కరీంనగర్ వార్త
మంగళవారం 6, సెప్టెంబర్ 2022 16 పేజీలు

## అర్హులందరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు

కలెక్టర్ ఆర్‌వి కర్ణన్



2వ పేజీలో...

# వణికిస్తున్న వైరల్ ఫీవర్



కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:

- ఇంటింటికి జ్వరాలే
- పేదల చెంతకు చేరని ప్రభుత్వ వైద్యం
- ప్రైవేటు ఆసుపత్రుల అడ్డగోలు దోపిడి
- శృతిమించిన ఆర్‌ఎంపీల ఆగడాలు
- ఆందోళన చెందుతున్న ప్రజలు

గత కొన్నిరోజులుగా కురిసిన వర్షాలతో పాటు వాతావరణంలో వచ్చిన మార్పులతో గ్రామీణ ప్రాంతాలలో దోమల ఉధృతి కారణంగా డెంగ్యూ, మలేరియా వంటి విషజ్వరాలతో ప్రజలు మంచాలకే పరిమితం అవుతున్నారు. డెంగ్యూ, వైరల్ ఫీవర్స్ వణికిస్తున్నా ఏమీ పట్టనట్లు వైద్యఆరోగ్యశాఖ నిర్లక్ష్యంగా వ్యవహరించడం పలు విమర్శలకు తావిస్తుంది. కరీంనగర్ జిల్లాలోని గ్రామాలలో హెల్త్‌క్యాంపు ఏర్పాటు చేశామని అధికారులకు నివేదికలు సమర్పించేందుకు ఫొటోలు తీసి పత్రికల ద్వారా కూడా ప్రచారం చేసుకుంటున్నారనే విమర్శలు లేకపోలేదు. క్షేత్రస్థాయిలో వైద్యాధికారులు సిబ్బంది పనిచేస్తే వ్యాధులు వ్యాప్తి ఇంత ఉధృతంగా ఉండేవి కాదని, రోగుల నుండి పెద్ద ఎత్తున్న విమర్శలు వస్తున్నాయి.

2వపేజీలో...

## విద్యా, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- అభివృద్ధిలో ఉపాధ్యాయులు భాగస్వాములవ్వాలి
- 5జి డిజిటల్ తరగతుల నిర్వహణ దిశగా చర్యలు
- ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం
- మంత్రి గంగుల కమలాకర్

2 లో..



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** భారతదేశ భవిష్యత్తు తరగతి గది నుంచే మారాలని సూచించిన గొప్ప వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని రాష్ట్ర బీసీ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు 2022 సంధర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో నిర్వహించిన జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాల కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొని అవార్డులను ప్రధానం చేశారు.

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

2 లో..



## ప్రజావాణి విజ్ఞప్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చిన పిర్యాదులను త్వరిగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖల అధికారులకు ప్రజల సమస్యలపై స్పందించి సత్వర పరిష్కరం అయ్యేల కృషి చేయాలని అన్నారు.

## విద్యార్థుల్లో దాగున్న నైపుణ్యాలను ఉపాధ్యాయులు గుర్తించాలి

16 లో..




- కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ - 42 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** విద్యార్థుల్లో దాగున్న నైపుణ్యాలను ఉపాధ్యాయులు ప్రత్యేకంగా గుర్తించి వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సూచించారు.

# వణికిస్తున్న వైరల్ ఫివర్

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ వైద్యం సత్వరం అందకపోవడంతో ఇదే అదునుగా భావించిన ప్రయివేట్ ఆసుపత్రులు డెంగీ విషజ్వరాల పేరిట వివిధ రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు అంటూ రోగుల నుండి ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రజలు డెంగీ, విషజ్వరాలతో అల్లాడుతున్నారు. ఇంటింటికి జ్వరపీడితులు రోజురోజుకు అధికమవుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో జ్వరపీడితులు అధికంగా ఉండి ఇంటిళ్ళపాదికి జ్వరాలు రావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. జ్వరాలు ఎక్కువగా ఉండటంతో గ్రామీణ ప్రజలు ప్రాణభయంతో స్థానికంగా ఉన్నా ఆర్ఎంపీలను ఆశ్రయించడంతో వివిధ రకాల టెస్టుల పేరుతో పైసలు గుళ్ళ చేస్తున్నారు. ఒకటి .. రెండు రోజులు వారి దగ్గర వైద ్యం అందించి అనంతరం వారికి అనుసంధానంగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రులకు సిఫార్సు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. రోగుల అవసరాలను ఆసరా చేసుకున్న ప్రైవేటు వైద్యులు తాము ఆడిందే ఆట అన్న రీతిలో టెస్టుల పేరిట దోచుకుంటున్నారు. ప్రభుత్వం వైద్యశాఖ వ్యాధి తీవ్రత ఉన్న ప్రాంతాలలో హెల్త్‌క్యాంపులు ఏర్పాటు చేయకపోవడం, డెంగీ జ్వరాలు లేవని కేవలం వైరల్ ఫివర్స్ మాత్రమే ఉన్నాయని అంటున్నారు.

**ఇంటింటికి జ్వరాలే:** పలు గ్రామాల ప్రజలు జ్వరాలతో వణికిపోతున్నారు. ఇంటికి ఒక్కరు లేక ఇద్దరు మంచానికే పరిమితం అవుతున్నారు. వైరల్ ఫివర్స్ అని వైద్యశాఖ కొట్టిపారేస్తున్నా ప్రైవేటు వైద్యులు మాత్రం డెంగీ టెస్టుల పేరిట ప్రజలను దోచుకుంటున్నారు. ఇక గ్రామీణ వైద్యుల ఆగడాలకు అంతేలేకుండా పోతుంది. రోగుల అవసరాలను ఆసరా చేసుకున్న వీరు వివిధ రకాల టెస్టుల పేరిట పైసల వసూళ్ళకు పాల్పడుతున్నారు.

**శృతిమించిన ఆర్ఎంపీ ఆగడాలు:** గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ఆర్ఎంపీల ఆగడాలు రోజురోజుకు శృతిమంచుతున్నాయి. వచ్చీరాని వైద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. పట్టణాల్లోని ప్రైవేటు ఆసుపత్రులలో కౌంపౌండర్‌గా కొన్ని రోజులు పనిచేసి గ్రామీణ ప్రాంతాలకు వచ్చి చేతిలో బ్యాగ్ తగిలించి వైద్యుడి అవతారం ఎత్తుతున్నారు. ఇజీ మనీ సంపాదించాలంటే ఇదో చక్కని వ్యాపారంగా మారింది. పట్టుమని 10వ తరగతి పాస్ అవ్వని వ్యక్తులు కూడా వైద్యవృత్తిని చేపట్టి చికిత్సలు అందించడం రోగుల పాలిట శాపంగా మారింది. వచ్చిరాని వైద్యం చేయడంతో రోగి ప్రాణాలు విషమంగా మారడంతో పట్టణాలకు సిఫార్సు చేస్తున్నారు. రోగం ఏమిటో తెలియకుండానే చేస్తున్న వైద్యంతో ప్రజల పాలిట శాపంగా మారింది. వ్యాధులపై ఏ మాత్రం అవగాహన లేని వీళ్ళ సూచనలతో రోగులు ఆందోళన చెందుతున్నారు.

**వైద్యక్యాంపులు ఏర్పాటు చేయాలి:** జిల్లాలో 120 డెంగీ కేసులు ఉన్నాయి. ప్రతి ఇంటిలో ఒక్కరు వైరల్ పీవర్ బారీన పడుతున్నారు. క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ చేయకపోవడం వలన సీజనల్ వ్యాధులు ఉధృతి ఆందోళన కలిగించే విషయం ... జిల్లా కలెక్టర్, వైద్యఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకుని మారుమూల గ్రామాల్లో రోజురోజుకు పెచ్చుమీరుతున్న గ్రామీణ ఆర్ఎంపీల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి ప్రజలు కోరుకుంటున్నారు. అదేవిధంగా హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ప్రజలకు కోరుకుంటున్నారు.

**తెలుసుకొని చెప్పుతాను: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జూవేరియా**

జిల్లాలో డెంగ్యూ, వైరల్ పీవర్, సీజనల్ వ్యాధుల విషయమై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జూవేరియాను వివరణ కోరేందుకు సంప్రదించగా చూసి చెప్పాలని అంటూ నిర్లక్ష్య ధోరణితో సమాధానం చెప్పటంతో ప్రజల ప్రాణాలపై ఉన్న అశ్రద్ధను స్పష్టం చేస్తుంది.

# విద్యా వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

మొదటి పేజీ తరువాయి

ఈ సంధర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ అజ్ఞానమనే చీకట్లో ఉన్నవారిని విజ్ఞానమనే మార్గంలో నడిపించే ఏకైక గురువు ఉపాధ్యాయుడన్నారు. రేపటి దేశ భవిష్యత్తుకు రూపకల్పన చేస్తున్న ఉపాధ్యాయుల కోసం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. అభివృద్ధి చెందిన అమెరికా, జర్మనీ లాంటి దేశాలలో ఉన్నతస్థానాలలో ఉన్నవారిని ఒకే రకంగా చూస్తారని, ఒక్క భారతదేశంలోనే రైతులను, టీచర్లను మాత్రమే గౌరవిస్తారని తెలిపారు. భవిష్యత్తు తరాలకు ఆస్తులను కాకుండా అంతకు విలువైన విద్యను అందించినప్పుడే ఆ దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు తమ మేధోశక్తిని, విజ్ఞానాన్ని వినియోగించి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి తెలంగాణలో 9 గురుకులాలు మాత్రమే ఉండేవని, రాష్ట్రం ఆవిర్భవించిన వచ్చిన తర్వాత 300 గురుకులాలుగా అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. 1.52 లక్షల మంది విధ్యార్థులు గురుకులాల్లో చదువుతున్నారని తెలిపారు. బిసి శాఖలోనే దాదాపుగా 12వేల మంది ఉపాధ్యాయులున్నారని, రాష్ట్రం వచ్చిన తర్వాత 30వేల మంది ఉపాధ్యాయులను నియమించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ జీవితంలో స్థిరపడడానికి గొప్పగా విలువైన పాఠాలు నేర్పించేది గురువు అన్నారు. స్వాతంత్ర్యం



తొలిరోజుల్లో నెహ్రూ మిశ్రమ ఆర్థిక వ్యవస్థను ప్రవేశపెట్టారని, ప్రభుత్వ,ప్రైవేట్ రంగంలో కొత్త ఆలోచనలు తీసుకువచ్చిన మహనీయుడు జవహర్‌లాల్ నెహ్రూ అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం ఒక్కొక్కటిగా నీళ్లు, నిధులు, నియామకాల సమస్యలు పరిష్కారమవుతున్నాయన్నారు. 33 జిల్లాల్లో మెడికల్ కళాశాలల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. మన ఊరు మన బడి ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ సునీల్‌రావు, కలెక్టర్ ఆర్వి కర్ణన్, జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ, సుడా చైర్మన్ జీవి రామకృష్ణారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, జిల్లా విధ్యాశాఖ అధికారి జనార్ధన్‌రావు, కార్పోరేటర్లు, ప్రజాప్రతినిధులున్నారు.

# పట్టపగలే రూ.15 లక్షల చోరీ

**- కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఘటన**

**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:** ఎక్కువ రద్దీగా ఉండే నగరంలోని గీతాభవన్ ప్రాంతంలో పట్టపగలే సినీఫక్కీలో చోరీ జరిగింది. సోమవారం ఉదయం 11.30 గంటల ప్రాంతంలో బ్యాంకు నుంచి డబ్బులు డ్రా చేసుకుని వెళ్తున్న వ్యక్తిని వెంబడించి రూ.15 లక్షలు దోచుకెళ్లిన ఘటన సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో భయాందోళకు గురిచేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నగరంలోని మెహర్‌నగర్‌కు చెందిన రామగిరి చంద్రప్రకాశ్ సాయివాణి ఆర్ఎమ్‌సి ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు. సోమవారం ఉదయం అదే కంపెనీలో కో ఆర్డినేటర్‌గా పనిచేస్తున్న బండ మల్లారెడ్డితో కలిసి కార్మికుల జీతాలు చెల్లించేందుకు అవసరమున్న డబ్బును డ్రా చేసేందుకు కరీంనగర్ కలెక్టర్ కాంప్లెక్స్‌లో గల ఎస్‌బిఐ బ్యాంకు వెళ్లారు. రూ.15 లక్షల రూపాయలు డ్రా చేసుకుని కోర్టు వద్ద గల కార్యాలయానికి తిరిగి వెళ్తుండగా గీతాభవన్ వద్ద గుర్తు తెలియని దుండగులు బైక్‌పై వెంబడించి చేతిలో ఉన్న డబ్బు బ్యాగ్‌ను లాక్కొని పారిపోయారు. షాక్ కు గురై కేకలు వేసే లోపే దుండగులు సొమ్ముతో పరారయ్యారు.

**ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు:** చోరీ సమాచారం అందుకున్న టూ టౌన్ పోలీసులు వెంటనే స్పందించారు. బాధితుడి నుంచి వివరాలు సేకరించారు. బ్యాంకులో ఉన్న సిసి కెమెరాలను పరిశీలించారు. ఇద్దరు నిందితులు వచ్చి రెక్కీ నిర్వహించినట్లు గుర్తించారు. ఒకరు బైక్ నడుపుతుండగా మరో నిందితుడు చంద్రప్రకాశ్ బండి నుంచి డబ్బులున్న బ్యాగ్ లాక్కొని పారిపోయినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. బాధితుడు కరీంనగర్ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను పట్టుకునేందుకు పలు బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు.



# అర్హులందరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు

**కలెక్టర్ ఆర్వి కర్ణన్**

మొదటి పేజీ తరువాయి



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ చాంబర్‌లో ఓటు నమోదు కార్యక్రమ గోడ ప్రతిని ఆయన ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 2004 నుంచి 31 డిసెంబర్ వరకు జన్మించిన వారి వివరాలు స్థానిక పంచాయతీలు, మున్సిపాలిటీల నుంచి సేకరించి నూతన ఓటర్లుగా నమోదు చేయాలని గతేడాది మరణించిన వారి వివరాలు సేకరించాలని సూచించారు. పంచాయతీలు మున్సిపాలిటీల నుంచి వచ్చిన వివరాలు బూత్‌స్థాయి అధికారులకు పరిధి నిర్దేశించి బాద్యతలను అప్పగించాలని ఆదేశించారు. ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాలు బూత్‌స్థాయి అధికారులతో ఆధార్ లింకేజీ అంశాలపై ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ తెలియజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు గరిమ అగర్వాల్, జివి శ్యాం ప్రసాద్‌లాల్, ట్రైనీ కలెక్టర్ లెనిన్, మెప్మా పిడి రవీందర్, జడ్పీ సిఈవో ప్రియాంక , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీలత, డాక్టర్ కె.నారాయణ తదితరులున్నారు.

# గిరిజన విద్యాసంస్థల్లో స్వచ్ఛ వారోత్సవాలు

**- కలెక్టర్ ఆర్వి కర్ణన్**




**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** జిల్లాలో సీజన్ వ్యాధులపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో సెప్టెంబర్ 6 నుంచి 12 వరకు స్వచ్ఛ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో వారోత్సవాలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఆర్వి కర్ణన్ తెలిపార. సోమవారం కలెక్టరేట్‌లో ఆయన చాంబర్‌లో స్వచ్ఛ ఆశ్రమ పాఠశాలలు –వసతి గృహాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. పాఠశాలల్లో, వసతి గృహాల్లో, గ్రామ పరిసరాలల్లో వసతి గృహాల్లో వారం రోజుల పాటు ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. పిల్లలతో వక్తృత్వ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర కార్యక్రమాలను నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జిల్లాలను గుర్తించి రాష్ట్ర స్థాయిలో బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి గంగారాం, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి విజ్ఞప్తులను త్వరితగతిన పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తు ప్రజల వినతులకు అత్యంత ప్రాదాన్యత ఇచ్చి పరిష్కరం చూడాలని అన్నారు.రెవిన్యూ సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశిలించి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అన్నారు.ప్రజల నుండి ప్రజావాణిలో 41 పిర్యాదులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్,ఇంచార్జీ రెవిన్యూ అధికారి శ్రీనివాస్ రావు,వేములవాడ అర్డివో లీల తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్న కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు

**ఏఐఎస్‌బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవ్వ వంశీధర్‌రెడ్డి**

**కళ్లకు గంతలు కట్టుకుని ఏఐఎస్‌బి నిరసన**

**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్‌బి ఆద్వర్యంలో సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్‌లో ఏఐఎస్‌బి ఆద్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్‌బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవ్వ వంశీధర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ విద్యను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయని, ప్రభుత్వ విద్యాసంస్థలు సమస్యలకు నిలయాలుగా మారాయన్నారు. సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన బోజనం అందించకపోవడంతో ఫుడ్ పాయిజన్‌తో విధ్యార్థులు ఆసుపత్రుల పాలవడం బాధాకరమన్నారు. బోజనంలో కప్పలు, పురుగులు రావడం ప్రభుత్వ పాలనకు సిగ్గుచేటన్నారు. విధ్యాసంస్థల్లో వరుస ఆత్మహత్యలపై నేటికీ విచారణ జరుపకపోవడం దేనికి నిదర్శనమని ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు 3300 కోట్లు రూపాయలు వెంటనే విడుదల చేసి విధ్యార్థులను, కళాశాల యాజమాన్యాలను ఆదుకోవాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఎస్‌బి ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మొలుగూరి హరికృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల హరీష్, నాయకులు కురువెల్లి శంకర్, కలికోట అభిలాష్, విక్రమ్, భరత్, రాజేశ్, నీరజ్, అరుణ్ తేజ తదితరులున్నారు.



# కాంగ్రెస్ నాయకులు బానిసత్వం నుండి బయటకు రావాలి

**- టిఆర్ఎస్ యూత్ అధక్షుడు కొండ రవి**

మంథని - ప్రభాతవార్త

బహుజనులందరు గొప్పగా జీవించాలని భావిస్తు దానికి అనుగుణంగా జడ్పీ చైర్మన్ పుట్ట మధు వారికి చేయూతనందిస్తుంటే కాంగ్రెస్ నాయకులు ఇంకా బానిసత్వం కింద ఉంటున్నారని టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, యూత్ అద్యక్షుడు కొండ రవి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ ఆరోపించారు. సోమవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ నాయకుడు పుట్ట మధు మంథని లో నిర్మించుకున్న ఇంటిగురించి విమర్శించే వారు ఇప్పటికైన కళ్లు తెరవాలన్నారు. దోచుకుని దాచుకునే స్వభావం తమ నాయకునికి లేదని తాను సంపాదించింది ఇక్కడే ఖర్చుచేసి




రాజగృహా కట్టుకుని గొప్పగా బ్రతుకుతూ బహుజనులందరు గొప్పగా జీవించాలని ఆశిస్తున్నాడని వారు అన్నారు. మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పక్క రాష్ట్రాల్లో, విదేశాల్లో దాచుకుంటున్నాడని ఆయన విమర్శించారు. శ్రీధర్‌బాబు మంత్రిగా ఉన్న సమయంలో కిందిస్తాయినాయకులను అణిచివేసే తత్వాన్ని గ్రహించి పుట్ట మధు కాంగ్రెస్ పార్టీని వీడటం జరిగిందన్నారు. తమ నాయకుడు 1987-88లో హైస్కూల్ ప్రసిడెంట్‌గా ఎన్నికైన విషయాన్ని గ్రహించాలన్నారు. శ్రీదర్‌బాబును రాజకీయాల్లోకి తీసుకవచ్చిన ఘనత పుట్ట మధుకు దక్కుతుందన్నారు. తమ నాయకుడు పుట్ట మదు కాంగ్రెస్ పార్టీ వీడిన తరువాత బహుజనులు ఎందుకు ఎంపిపి, జడ్పీటీసీ కాంగ్రెస్ పార్టీనుండి కాలేదని వారుఅన్నారు. మంథని నియోజక వర్గంలో 30 సంవత్సరాలుగా ఒకే కుటుంబం అధికారంలో ఉండి కూడ ఇంకా అభివృద్ధికి నోచుకోని గ్రామలు ఉన్నాయంటే దానికి కారణం ఎవరని ఆయన ప్రశ్నించాడు. ఇప్పటికైన కాంగ్రెస్ నాయకులు బానిసత్వం నుండి బయటకు రావాలని వారు కోరారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు వికె రవి, సీపతి బానయ్య, టిఆర్ఎస్ నాయకులు మంథని లక్ష్మణ్, బర్ల సుదాకర్,పున్నం ఆశోక్‌పాల్గొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం

**పూర్తి స్థాయిలో నిర్మాణం ఎప్పుడో.?**

రామగిరి-ప్రభాతవార్త



సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా జనరల్ మేనేజర్ కార్యలయంలోని వెళ్ళే వద్ద ఐదు మీటర్ల మేర సజ్జ (స్లాబ్) గతంలోనే నెర్ర ఏర్పడింది. దీంతో ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ సంబంధిత అధికారుల ఆలసత్వం వహింస్తున్నారని, దీంతో పూర్తి స్థాయి నిర్మాణం ఎప్పుడో అని కార్మికులు కార్మిక సంఘాల్లోంచి ప్రశ్నలు గుప్పుమంటున్నాయి. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా జనరల్ మేనేజర్ కార్యలయం. పర్సనల్ డిపార్ట్‌మెంట్ డ్రిల్ దారి వద్ద ఉన్న సజ్జ (స్లాబ్) (సూమారుగా) ఐదు మీటర్ల మేర గతంలోనే నెర్ర ఏర్పడింది. కాగా దీనిని గమనించి అధికారులు తక్షణ చర్యలో భాగంగా సపోర్టు రాడ్లులను ఏర్పాటు చేశారు. ఇవి ఏర్పాటు చేసి నెలలు గడుస్తున్న కానీ వీటి స్థానంలో పూర్థి సాయిలో చర్యలను తీసుకోవడం లేదు. దీంతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రాడ్లు నిత్యం నడిచే అధికారులకు గాని, వివిధ పనులపై వచ్చే కార్మికులకు తాకి వారు పడడమే కాకుండా సపోర్టు రాడ్లుతో పాటు సజ్జ (స్లాబ్) కూలితే పరిస్థితి ఏంటని పలువురు కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు ఆరోపింస్తున్నారు. ఇప్పటికైనా అధికారుల ఆలసత్వం వీడి తక్షణమే నెర్ర వాసిన ఐదు మీటర్ల మేర సపోర్టు రాడ్ల తీసి పూర్తి స్థాయిలో నిర్మాణం చేప్పాట్టాలని కోరుతున్నారు. మరీ అధికారులు ఆలసత్వం వీడి పూర్తి స్థాయిలో నిర్మాణం చేపడుతారో వేచి చూడాలి.

## జీవిత బీమా పాలసీపై జీఎస్టీని రద్దు చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త



భారతదేశానికి ఆర్థిక రంగంలో కల్పవృక్షంలాంటి సంస్థ జీవిత బీమా సంస్థయని, అట్టి జీవిత బీమా పాలసీని జీఎస్టీ నుండి రద్దు చేయాలని లియాఫీ ప్రధాన కార్యదర్శి ఎడ్మల నాగభూషణం అన్నారు. పట్టణంలోని జీవిత బీమా సంస్థ శాటిలైట్ కార్యాలయంలో బీమా ఏజెంట్లు ధర్నా చేశారు. ఎల్ఐసీ యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుదూత ముఖ్యంగా పాలసీదారులకు బోనస్ రేట్లు పెంచాలని, పాలసీలపై విధిస్తున్న జీఎస్టీని తక్షణమే రద్దు చేయాలన్నారు. పాలసీదారులు తన పాలసీ కాలపరిమితి అత్యవసరన నిమిత ం పాలసీపై తీసుకునే అప్పుపైన అధిక వడ్డీని తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్కం వెంకటేష్‌గౌడ్, హకీం, వెంకట్‌రెడ్డి, శ్రీపతి, రాజేశ్వర్, ఆడెపు శేఖర్, సుమన్, సతీష్, సత్యనారాయణ, దామోదర్, సాగర్, శేఖర్, గంగయ్య, సత్యనారాయణ, సాగర్, రమేష్, గంగాధర్, విజయ్, హకీం తదితరులు పాల్గొన్నారు.

## పంటల సాగుపై ముగిసిన రైతు శిక్షణ

రామగిరి-ప్రభాతవార్త



మారుతున్న కాలానుగుణంగా రైతులు పంటలను సాగు చేసి తద్వారా ఆదాయంను పొందాలని హైదరాబాద్‌కు చెందిన ఐసిఏఆర్ నారం సంస్థ, రామగిరి ఖిల్లా కృషి విజన కేంద్రం సంయుక్తగా నిర్వహించిన మూడు రోజుల శిక్షణ సోమవారంతో ముగిసింది. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని మంథని జేఎన్‌టియూ కళశాలలో శనివారం నుంచి మూడు రోజుల పాటు రైతులకు పండ్ల మొక్కల పెంపకం నర్సరీ నిర్వహణపై శిక్షణ తరగతులను నిర్వహించారు. కాగా శిక్షణలో భాగంగా మూడో రోజు రామగిరి ఖిల్లా కృషి విజన కేంద్రం ఆధ్వర్యంలో సాగు చేస్తున్న పంటలను రైతులతో కలిసి సందర్శించి క్షేత్ర స్థాయిలో రైతులకు అర్థమయ్యేలా అవగహణ కల్పించారు. అనతరం ముగింపు కార్యక్రమంలో తదితరలు మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా రైతులు పంటలను సాగు చేసి తద్వారా ఆదాయంను పొందాలని ఎవైన పంటల సాగుపై అనుమానాలు ఉంటే అందుబాటులో ఉన్న రామగిరి ఖిల్లా కృషి విజన కేంద్రం వారిని సంప్రదించి నివృత్తి చేసుకోవలన్నారు. అనతరంలో శిక్షణలో పాల్గోన్న రైతులకు నాలుగు పంటలకు సంబంధించిన పని ముట్లను అందించారు. ఈ కార్యక్రమంలో కళశాల ప్రిన్స్‌పాల్స్, శాస్త్రవేత్తలు, రైతులు పెద్ద ఎత్తు పాల్గోన్నారు.

## కరాటే విద్యార్థులకు పతకాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ అసోసియేషన్ టీమ్‌కి పతకాలు సాధించి విజయ కేతనం ఎగురవేశారు. కరీంనగర్‌లోని అంబేడ్కర్ ఇండోర్ స్టేడియంలో దమ్మికాయక్ శిటో-ర్యుకరాటే డో అకాడమీ ఆధ్వర్యంలో 2,3,4వ తేదీల్లో 3రోజుల పాటూ జరిగిన కరాటే పోటీల్లో ఆల్ ఇండియా ఓపెన్ కరాటే చాంఫియన్ షిప్ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో కోరుట్ల చెందిన ఒకినావా స్కూల ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేష్ ఫౌండర్, కోచ్ అల్లె రమేష్ టీమ్ 11మంది కటా, కుమ్మితే విభాగంలో, జూనియర్, సీనియర్ పిల్లలు వివిధ రాష్ట్రాలతో పోటీపడి అత్యధిక ప్రతిభ కనబర్చి 4గోల్డ్, 3సిల్వర్, 7బ్రోంజ్ మెడల్స్ సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులకు టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ పి.ప్రసన్న కృష్ణ, శిహాన్ కేఏఐ ఇండియా జనరల్ సెక్రటరీ రాజీష్ చౌదరీ, తెలంగాణ చైర్మెన్ కె.వసంత్‌కుమార్, తెలంగాణ కాయ్ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు.

## నాగారం గ్రామ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి

**- సర్పంచ్ బూడిద మల్లేష్**

మంథని రూరల్ - ప్రభాతవార్త




మండలంలోని నాగారం గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టిసారించే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని నాగారం గ్రామ సర ్పంచ్ బూడిద మల్లేశ్ అన్నారు. సోమవారం గ్రామంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని వృద్దులకు ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ఆసరా పెన్షన్ పత్రాలను ఆయన లబ్దిదారులకు అందించారు. అనంతరం మాట్లాడుతూ కంటి దృష్టి తగ్గిన వారికి త్వరలోనే ఆపరేషన్లు చేయించే విధంగా చర్యలు తీసుకుంటామని అదేవిధంగా అర్హులైన వారికి ఇంకా రాని ఆసరా పెన్షన్ల వారి వివరాలు తీసుకుని వారికి త్వరలో మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గం సభ్యులు దాసరి తార, రాం శ్రీనివాస్, మద్దెల మల్లేశ్వరి, చిప్ప సమ్మక్క, కోఅప్షన్ సభ్యులు రాజయ్య పాల్గొన్నారు.

## ఇసుక దోపీడీకి పాల్పపడే అక్రమార్కులపై ఉక్కుపాదం

మంథని - ప్రభాతవార్త



మంథని మండలంలోని మానేరు, గోదావరి నదినుండి అక్రమంగా ఇసుకను ద దోపీడీ చేసే అక్ర మార్కుల పైన ఉక్కుపాదం మోపనున్నట్లు తాహాసీల్దార్ బండి ప్రకాశ్ తెలిపారు. సోమవారం ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ మండలంలో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నవారిపైన ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయను న్నామని ఆయన తెలిపారు. మైనింగ్ అధికారులు, పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులతో ప్రత్యేక సమావేశం అక్రమ ఇసుక రవాణా నియంత్రణపైన ఏర్పాటు చేయనున్నామని ఆయన తెలిపారు. ఇక నుండి అక్రమ ఇసుక రవాణా చేసేవారి ట్రాక్టర్లు పట్టుబడితే వారిపైన పోలీసుకేసులు నమోదుచేసేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా సాండ్‌క్వారీల వద్ద మైనింగ్ సిబ్బంది తగిన విదంగా నిఘాను ఏర్పాటు చేసేవిధంగా చూస్తామన్నారు. రాత్రి సమయంలో ఇసుక రవాణా జరుగకుండా అవసరమైతే పోలీసుల సహాయంతో పెట్రోలింగ్ చేస్తామన్నారు. మానేరు నదినుండి కాని గోదావరి నది నుండి కాని అక్రమంగా ఇసుక రవాణ జరుగుతే వెంటనే తమకు సమాచారం ఇతవ్వాలని ఆయన కోరారు.కోరారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త




భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా స్థానిక సాయి జీనియస్, కేరళ హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యాబోధన చేశారు. ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీ విద్యార్థులను, పాఠశాలలో విద్యాబోధన చేస్తున్న విద్యార్థులను ఘనంగా సన్మానించారు. అలాగే 5వ సర్వపల్లి రాధాకృష్ణ జన ్మదిన సందర్భంగా రేగుల భూమానంద,ం కార్యదర్శి ప్రకాశ్, లావణ్య, శ్రీనివాస్, భూమానందం, ప్రకాశ్‌ల ఆధ్వర్యంలో ఎస్‌టీఓ కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అలాగే ఈ కార్యక్రమాల్లో పాఠశాలల నిర్వాహకులు చౌకి రమేష్, ఎంఏ. బారీ, సెలీనాబీరీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విఆర్ఏలు చస్తున్న పట్టించుకోని తెలంగాణ ప్రభుత్వం

**- 43వ రోజుకు చేరుకున్న విఆర్ఏల నిరవధిక సమ్మె**
**- ఆత్మహత్య చేసుకున్న విఆర్ఏకు నివాళి అర్పించిన ముత్తారం విఆర్ఏలు**

ముత్తారం, ప్రభాతవార్త.

విఆర్ఏలు చస్తున్న తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విఆర్ఏల ముత్తారం మండల అధ్యక్షుడు ముస్కుల శివ కుమార్ అన్నారు. విఆర్ఏలు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 43వ రోజు కొనసాగింది. కామారెడ్డి జిల్లాలో పేస్కేల్ రావడం లేదని మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న బోరబోయిన అశోక్‌కు



ఈ సందర్భంగా సమ్మె శిబిరం వద్ద ముత్తారం మండల విఆర్ఏలు నివాళి అర్పించారు. మౌనం పాటించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం ముస్కుల శివ కుమార్ మాట్లాడుతూ రాష్ణ్ణ వ్యాప్తంగా ఉన్న ప్రత్యేక్ష, వారసత్వ విఆర్ఏలు సుమారు 23వేల మంది 43 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండటం బాధాకరమని, ఇప్పటికై రాష్ట్ర వ్యాప్తంగా 22 మంది విఆర్ఏలు మరణించారని, ఇంకా ఈ ప్రభుత్వం ఎంత మందిని బలి తీసుకుంటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. హామీలు వెంటనే నెరవేర్చాలని, లేని పక్షంలో ఈ నెల 12, 13తేదీల్లో జరిగే అసెంబ్లీ సమావేశాలను అడ్డుకుంటామని, విఆర్ఏలకు న్యాయం జరిగే వరకు పోరాటాం విరమించలేదని లేదని తెల్చి చెప్పారు. కార్యక్రమంలో మండల విఆర్ఏల ప్రధాన కార్యదర్శి కూరాకుల రాజు, ఉపాధ్యక్షుడు నాగరాజు, కన్వీనర్ శివ తదితరులున్నారు.

## సింగరేణి పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఉపాధ్యాయ దినోత్స వాన్ని పురస్కరించుకొని స్థానిక సింగరేణి సెక్టార్ 3 పాఠశాలలో వేడుకలను సోమ వారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గురువుల గొప్ప తనం వివరించారు. అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్జీ 2 ఏరియా డివైజిఎం, పాఠశాల కరస్పాండెంట్ రాజేంద్ర ప్రసాద్, హెడ్ మాస్టర్ జె.పురుషోత్తం, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## క్రీడాకారుల ఏకరూప దుస్తువులను ఆవిష్కరించిన జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



2021-22 సంవత్సరానికి గాను క్రీడాకారులకు అందించే ఏకరూప దుస్తువులను సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని జిఎం ఛాంబర్‌లో సోమవారం జిఎం ఎ.మనోహర్ ఆవిష్కరించారు. ఈ నెల 8 నుంచి సిఇఆర్ క్లబ్‌లో క్రీడాకారులకు అందించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, ఎస్ఓటూజిఎం ఎస్.సాంబయ్య, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారులు వంశీధర్, వేణుగోపాల్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ ఓరం సురేష్, బెక్కం రవి, క్రీడాకారులున్నారు.

## సింగరేణి ఆర్జీ 2 ఏరియా స్పోర్ట్స్ కో ఆర్డినేటర్‌గా బెక్కం రవి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి 2022-23 సంవత్స రానికి గాను క్రీడాకారులకు క్రీడ నిర్వహణకై బెక్కం రవి ఆర్జీ 2 ఏరియా స్పోర్ట్స్ కో ఆర్డి నేటర్‌గా నియమి తులయ్యారు. ఈ మేరకు సోమవారం స్థానిక జిఎం కార్యాలయంలోని జిఎం ఛాంబర్‌లో జిఎం ఎ.మనోహర్ స్పోర్ట్స్ కో ఆర్డినేటర్‌గా బెక్కం రవికి ఎంపిక పత్రాన్ని అందజేశారు. ఆటల వల్ల మానసికోల్లాసం కలుగుతుందని, ఆరోగ్యవంతులుగా జీవించడానికి క్రీడలు ఎంతగానో దోహద పడుతాయని ఈ సందర్భంగా జిఎం.మనోహర్ అన్నారు. ఉద్యోగులకు ఎలాంటి గాయాలు కాకుండా క్రీడాస్ఫూర్తితో ఆటలు నిర్వహించుకోవాలని నిర్వహకులను కోరారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, ఎస్ఓటూజిఎం ఎస్.సాంబయ్య, డిజిఎం పర్సనల్ అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, క్రీడాకారులున్నారు.

## నలుగురికి మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామానికి చెందిన వి.రమకు 60వేల రూపాయల, కల్వచర్ల కనకయ్యకు 13,500 రూపాయల, ఎగుర్ల భాగ్యలక్ష్మికి 6వేల రూపాయల, ఎగుర్ల కుమార్‌కు 9వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కాగా మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల కాంగ్రెస అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మైనారిటీ సెల్ అధ్యక్షుడు వాజిద్ పాషా సోమవారం అందజేశారు. ఇటీవల వీరు అనారోగ్యంతో బాధ పడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా చెక్కులు మంజూరు అయ్యాయి. దీంతో లబ్ధిదారులకు వారు అందజేశారు. కార్యక్రమంలో గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులున్నారు.

## పలు ఫోక్సో కేసుల్లో నిందితుడు

**కొడిమ్యాల హరికృష్ణపై పీడి యాక్ట్ అమలు**
**నిందితునికి కరీంనగర్ జైల్లో పిడి యాక్ట్ ఉత్తర్వులు అందజేసిన ధర్మపురి సిఐ**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



నిందుతుడు కొడిమ్యాల హరికృష్ణ గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మైనర్ అమ్మాయిలపై లైంగిక దాడులకు పాల్పడుతూ మహిళలు,సాధారణ ప్రజల మనసుల్లో భయాంధోళనను సృష్టిస్తూ శాంతి భద్రతలకు విగాధం కలిగిస్తూ ప్రజా జీవనంపై ప్రతికూల ప్రభావం కలిగిస్తూ సామాజిక శాంతికి భంగం కలిగిస్తున్నాడు. 2022 సంవత్సరంలో జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 3 లైంగిక నేరాలకు పాల్పడ్డాడు. నియంత్రణ చట్టం 1986 (చట్టం సంఖ్య 1/1986) ప్రకారం ఇతడిని లైంగిక నేరాలకు పాల్పడే నేరస్తుడిగా నిర్ధారించి ఇతని బారి నుండి ప్రజలను రక్షించాలన్న ఉద్దేశంతో సోమవారం రోజున ఇతనిపై జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి ఉత్తర్వులు ప్రకారం పిడి యాక్ట్ కేసు నమోదు చేశారు. కరీంనగర్ జిల్లా జైలు అధికారి సమక్షంలో ధర్మపురి సిఐ కోటేశ్వర్,గొల్లపల్లి ఎస్ఐ దత్తాద్రి,పిడి యాక్టు ఉత్తర్వులు అందించారు. ఈ పిడి యాక్టును అమలు చేయడంలో కీలక పాత్ర పోషించిన ధర్మపురి సిఐ కోటేశ్వర్,గొల్లపల్లి ఎస్ఐ దత్తాద్రి ని జిల్లా ఎస్పి సింధూశర్మ ఐపిఎస్ అభినందించడం జరిగింది. ఇతడిని సోమవారం కరీంనగర్ జిల్లా జైలు నుండి చర్లపల్లి జైలు తరలించడం జరిగింది.

## నిస్వార్థ సేవకుడు మంకు రాజయ్య

**-రంగంపేటలో దివంగత ఎంఈవో విగ్రహావిష్కరణ**

వీర్నపల్లి, ప్రభాతవార్తః



మారుమూల ప్రాంతంలో పాఠశాలల అభివృద్ధికి కృషి చేసిన నిస్వార్థ సేవకుడు రాజయ్య అని టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, తెరాస ల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. వీర్నపల్లి మండలం రంగంపేటలో దివంగత ఎంఈవో రాజయ్య విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. జాతీయస్థాయిలో ఉత్తమ సేవలు అందించిన ఘనత రాజయ్యది అన్నారు. రాష్ట్రంలో తొలిసారి ఇదే ప్రాంత పాఠశాలలో ఇంగ్లీష్ మీడియాన్ని అమలు పరిచారని తెలిపారు. క్రమబద్ధీకరణలో భాగంగా మూతపడే పాఠశాలలను తల్లితండ్రులు, స్థానికుల సహకారంతో తెరిపించారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం సర్కారు బడుల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నందగిరి లింగం, ప్రధానోపాధ్యాయడు ప్రవీణ్, జడ్పీటీసీ కళావతి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు అరుణ్, సర్పంచుల ఫోరం ప్రధానకార్యదర్శి దినకర్, ఏవో భూంరెడ్డి, ఎస్సై అపూర్వరెడ్డి, ప్రధానోపాధ్యాయులు రవి, వెంకట్‌రెడ్డి, విశ్వనాథం, నీలిమ, జ్యోతి, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

వీర్నపల్లి, ప్రభాతవార్తః



అడవిపదిర రజక సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లక్ష్మిరాజం, ఉపాధ్యక్షుడిగా చందు, ప్రధానకార్యదర్శిగా శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, శ్రీనివాస్, చంద్రం, రంజిత్, సంపత్, సతీష్, మధు, శ్రీనివాస్,తిరుపతి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోడురైతులపై కేసులు అక్రమం

వీర్నపల్లి, ప్రభాతవార్తః



పోడు రైతులపై అక్రమ కేసులు నమోదు చేయడం సరికాదని బసపా మండలాధ్యక్షుడు జింక నాగరాజు అన్నారు. వీర్నపల్లి మండలం అడవిపదిరలో సోమవారం మాట్లాడారు. 30 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూముల్లో మొక్కలు నాటడంపై మండిపడ్డారు. వెంటనే పోడు రైతులకు హక్కు పత్రాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బసపా మండల ప్రధానకార్యదర్శి గజ్జెల ప్రశాంత్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి కొమురయ్య, ఉపాధ్యక్షుడు రాజెల్లయ్య, గుర్రపు నరేష పాల్గొన్నారు.

## స్వచ్ఛ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

చొప్పదండి ప్రభాతవార్తః



మండల పరిధిలోని కొలిమి కుంట గ్రామంలో స్వచ్ఛ గురుకుల వాల్ పోస్టర్‌ను సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్, సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సిహెచ్ లచ్చయ్య సాంఘిక గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ స్వాతి అవిష్కరించారు. సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల రుక్మాపూర్ సైనిక్ స్కూల్‌లో ఈ నెల 5 నుండి 11 వరకు స్వేచ్ఛ కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమాలు ప్రజా ప్రతినిధుల ఆద్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు.

## ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

సుల్తానాబాద్,(ప్రభాతవార్త :



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని స్వప్న కాలనీ ఇండియన్ పబ్లిక్ స్కూల్లో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ మాట్లాడుతూ సమాజంలో మంచి చదువును నేర్పే భవిష్యత్తుకు బాటలు అందించిన గురువులను ఎన్నటికీ మరువకూడదని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులకు మెమొంటోస్ ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పిల్లల తల్లితండ్రులు, పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

## ఘనంగా గురుపూజోత్సవం

సిరిసిల్ల టౌన్ (ప్రభాతవార్త :



పట్టణంలోని భారతీ విద్యానిలయంలో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. సోమవారం సర్వేపల్లి రాధాకిషన్ జన్మదిన సందర్భంగా పాఠశాలలో టీచర్ డే ని కరస్పాండెంట్ రారెడ్డి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలందరికి ఉపాధ్యాయ విలువలను తెలిపారు. ప్రతి విద్యార్థి వారి యొక్క గురువులను గౌరవించాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులచే వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణ, పద్మావతి, సంధ్యారాణి, ప్రమోద, మాధవి, అంజలి, అనిత, హిమజ, రఫియా, సంధ్య, విదిశ, అధ్య శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి స్టడి స్కరిల్ ఏర్పాటు చేయాలి

సిరిసిల్ల టౌన్ (ప్రభాతవార్త :



రాజన్న సిరిసల్లలో ఎస్సి స్టడి స్కరిల్ ఏర్పాటు చేయాలని భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవిణ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో స్టడి సర్కిల్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రవిణ్ మాట్లాడుతూ జిల్లా నుండి ఎంతో మంది బడుగు బలహీన వర్గలకు చెందిన యువతి, యువకులు ఉద్యోగం కోసం ప్రవేటు కోచింగ్ సెంటర్‌లలో వెళ్లలేక ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. జిల్లా కేంద్రంలో ఎస్సి స్టడి సర్కిల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మధు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామగ్రామన సుకన్య సమృద్ధి పై అవగాహన

సిరిసిల్ల టౌన్ (ప్రభాతవార్త :



గ్రామగ్రామన సుకన్య సమృద్ధి పథకం పై అవగాహన కార్యక్రమం నిర్వ హించడం జరుగు తుందని సిరిసిల్ల సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 10 సంవత్సరాల అడపిల్లలందరికి సుకన్య సమృద్ధి పథకం అమలు చేయడం జరిగిందన్నారు. సుకన్య సమృద్ధి మహోత్సవం డివిజన్ పరిధిలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి బాలికకు 250 అంతకన్న ఎక్కువ డబ్బులను జమ చేసుకోవచ్చని అన్నారు. సుకన్య మహోత్సవ సందర్భంగా గ్రామగ్రామన పోస్టర్ ఉద్యోగులు అన్ని అంగన్ వాడి, ప్రభుత్వ, ప్రవేట స్కూల్స్ సందర్శించి ఆడ పిల్లల వివరాలను నమోదు చేసుకొని తల్లిదండ్రులకు ఖాతలపై అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రతి గ్రామన్ని సుకన్య సమృద్ధి గ్రామంగా తీర్చిద్దిదుతమని అన్నారు.

# దేశ ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

### కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా దళిత బందును అమలు చేయాలి

### తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనందం

పెగడపల్లి - (ప్రభాతవార్త :



దేశ ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేస్తున్న బిజెపి ప్రభుత్వం అని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇరుగురాల ఆనందం మండిపడ్డారు. పెగడపల్లి మండలం నందగిరి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఉచిత సబ్సిడీలను ఎత్తివేయాలనుకోవటం కేంద్ర ప్రభుత్వం యొక్క అహంకారమని అన్నారు. ప్రధాని మోడీ స్వంత రాష్ట్రంలో దళితులపై దాడులు జరిగిన పట్టించుకోకుండా కులం మతం పేరుతో విభజించి బిజెపి ప్రభుత్వం పాలన చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు పథకాన్ని మోడీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అమలు చేయాలని డిమాండు చేశారు. పెట్రోల్, డిజిల్ ధరల పెంపుతో మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేదల ఖాతాల్లో వేస్తాన్న రూ.15 లక్షలు వేయాలన్నారు. ఈ ప్రాంత ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ దళిత బడుగు బలహీన వర్గాల అభివృద్ధి పనుల కోసం రూ.2కోట్ల 60లక్షలు మంజూరు చేసి ఈ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూన్నారన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆరెల్లి లక్ష్మీరాజం, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు లంక రవీందర్, జిల్లా నాయకులు తడగొండ సాగర్, జెరిపోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

సిరిసిల్ల టౌన్ (ప్రభాతవార్త :



దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని దివ్యాంగుల నాయకులు మాదాసు రాజేష్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయం ఎదుట దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగుల సకాలంలో పెన్షన్లు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దివ్యాంగుల స్వయం ఉపాధి కోసం రుణాలను ఎవరి పూచిక లేకుండా 10లక్షల సబ్సిడి రుణాలు ఇవ్వాలని అందించాలని అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రతి నెల 1వ తేదిన బ్యాంక్‌లో జమ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్, రాము, శ్రీరాములు, పర్శురాములు, ప్రసాద్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభం

పెగడపల్లి - (ప్రభాతవార్త :



మండలంలోని మ్యాకవెంకయ్యపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ నిర్మాణ పనులను జడ్పీటీసీ కాసుగంటి రాజేందర్ రావు, ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. గతంలో ఉన్న భవనం శిథిలా వ్యవస్థలో ఉండగా సంక్షేమ శాఖ మంత్రి ఈశ్వర్ దృష్టికి తీసుకెళ్లగా నూతన భవన నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు చేశారు. శిథిలా వ్యవస్థలో ఉన్న భవనాన్ని కూల్చి వేసి అదే స్థలంలో నూతనంగా పంచాయతీ భవనాన్ని నిర్మిస్తున్నట్లు సర్పంచ్ ఇనుగండ్ల లక్ష్మీ మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో పుల్లయ్య, ఎంపివో మహేందర్, నాయకులు బండి వెంకన్న, వార్డు మెంబర్లు ఉన్నారు.

## విద్య నేర్పిన మొదటి గురువుకు సన్మానం

చొప్పదండి (ప్రభాతవార్త:

పట్టణంలోని ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకునితన మొదటి గురువు అయిన గుర్రం ఆనందరెడ్డికి చిరు సత్కారం జిల్లా మున్సిపల్ కౌన్సిలర్ ఫోరం చైర్మెన్, ఆరవ వార్డు కౌన్సిలర్ వడ్లూరి గంగారాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితానికి దిశా దశ నిర్దేశం చేసేది పాఠశాల ఉపాధ్యాయులుమాత్రమే అని అన్నారు. ఉత్తమ క్రమ శిక్షణ ఉన్నత విద్యను అందించిన బోదించినప్రతి గురువు భగవంతుడు అలాంటి గురువులను సన్మానించుకోవడం స్మరించుకోవడం ఎంతో అవసరమని అన్నారు.

## ఆసరా పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ

పెగడపల్లి - (ప్రభాతవార్త :



మండలంలోని పెగడపల్లి, నంచర్ల, మ్యాకవెంకయ్యపల్లి గ్రామాలలో సోమవారం లబ్ధిదారులకు ఆసరా పెన్షన్ మంజూరు పత్రాలను జడ్పీటీసీ కాసుగంటి రాజేందర్ రావు, ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం పని చేస్తున్న ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, సర్పంచ్‌లు మేరుగు శ్రీనివాస్, గోలి మహేందర్ రెడ్డి, ఇనుగండ్ల లక్ష్మీ మోహన్‌రెడ్డి, ఎంపిడివో పుల్లయ్య, ఎంపివో మహేందర్, ఉప సర్పంచ్ సాగర్ రావు, కార్యదర్శి ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

## భూమయ్యను సన్మానించిన ఎమ్మెల్యే

చొప్పదండి (ప్రభాతవార్త:



మండల పరిదిలోని రాగంపేట గ్రామానికి చెందిన బొమ్మరవేణి భూమయ్య ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా ఎన్నిక కావడంతో చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాక్షులు సింగసాని మల్లేశంను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లత మామిడి రాజేశం, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు గోపు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు దీటి మధు, గసికంటి కుమార్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, చీకట్ల లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం

చొప్పదండి (ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవమును పురస్కరించుకుని చొప్పదండిలో ఐదుగురు ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ మేరకు వెల్గటూర్ మండల విద్యాధికారి బత్తుల భూమయ్య, ఉపాధ్యాయులు గుర్రం సంజీవరెడ్డి, గుర్రం సుజాత, బిజిలి తిరుపతి, ఎండి అజ్గర్ ఆలీ యామ తిరుపతిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి అధ్యక్షులు నలుమాచు సుధాకర్, డిస్ట్రిక్ట్ కోరం టీం సభ్యులు కొల్లూరి ఆనందం, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్స్ వల్లాల క్రిష్ణహరి, పెద్ది లక్ష్మీకాంతం, తొడుపునూరి లక్ష్మయ్య, బత్తుల భూమయ్య, సభ్యులు రాజేష్ పవార్, దూస రాము, వెల్మ మల్లారెడ్డి, దూస రాము, రాచర్ల లక్ష్మణ్, వెల్మ రాజిరెడ్డి, కొల్లూరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పోషణమాసంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

తంగళపల్లి, ప్రభాతవార్త :



పోషణ మాసంలో భాగంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ దివ్య ఆధ్వర్యంలో సోమవారం తంగళపల్లి తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ పోషణ అభియాన్ కార్యక్రమం చిన్న పిల్లలకు వరం లాంటిదన్నారు. ఈ పథకం ద్వారా చిన్నారులకు మెరుగైన పౌష్టికాహారం అందించి, వారిలో తగిన రక్తహీనత, ఎదుగుదలకు సంబంధించిన సమస్యలను దూరం చేయవచ్చని అన్నారు. ఆరేళ్లలోపు చిన్నారులకు రక్తహీనత, ఎదుగుదల లాంటి తదితర సమస్యలను దూరం చేయడానికి ఈ పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడిగెల మానస రాజు, తహసీల్దార్ సదానందం, ఎంపిడివో లచ్చాలు, స్థానిక సర్పంచ్ అంకారపు అనిత రవీందర్, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొ.కోదండరాం జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి టౌన్ / ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జెఎసి ఆధ్వర్యంలో కీలకపాత్ర వహించిన ప్రొ.కోదండరాం పుట్టినరోజును పురస్కరించుకుని తెలంగాణ జన సమితి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని టిజెఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిజెఎస్ పట్టణాధ్యక్షుడు పసునూరి శ్రీనివాస్, యువజన సమితి నాయకులు వన్నెల శశి, మ్యాన సతీష్, విద్యార్థి జన సమితి నాయకులు దిలిప్, పసునూరి అరుణ్, తేజ, దర్శనం, వినోద్, పులి శశిధర్, టిజెఎస్ నాయకులు సుధాకర్, బత్తుల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నంలో...**

మండల కేంద్రంలోని తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిజెఎస్ నాయకులు చింతకుంట శంకర్, మండలాధ్యక్షుడు కంతి రమేష్, రైతు నాయకులు మల్లయ్యయాదవ్, కంతి జీవన్, ల్యాడ రాజరెడ్డి, బాస సంధ్యరెడ్డి, కాట దశరథ్‌రెడ్డి, టిజెఎస్ మండల కార్యదర్శి కళాల ప్రవీణ్, యువ జనసమితి నాయకుడు గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యువ హిందూసేన యూత్ వినాయక మంటపం వద్ద అన్నదానం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

వినాయక నవరాత్రుల్లో భాగంగా పట్టణంలోని 14వ వార్డు బోయవాడలోని యువ హిందూసేన యూత్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాగా యూత్ అధ్యక్షుడు ఆర్మూర్ రంజిత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ మర్రి పోచయ్య, బిజెపి సీనియర్ నాయకురాలు పూదరి అరుణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాంబారి ప్రభాకర్‌లు ప్రారంభించారు. ముందుగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా అన్నదాన కార్యక్రమానికి భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

## ట్రాన్స్‌కో ఏఈ గా అమరేందర్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి ట్రాన్స్‌కో ఏఈగా జక్కుల అమరేంధర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో కోరుట్ల ఏఈగా పని చేస్తున్న అమరేంధర్‌ను మెట్‌పల్లికి బదిలీ చేయగా.... ట్రాన్స్‌కో ఏడి మనోహర్ ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగులు అమరేంధర్‌ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అమరేంధర్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడానికి తన సిబ్బంది ఎప్పుడు అందుబాటులో ఉంటారాని వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి సహకరించాలని కోరారు.

# టీబిజీకెఎస్‌లో గ్రూపుల లొల్లి

రామగిరి-ప్రభాతవార్త



సింగరేణి గుర్తింపు సంఘం ఆర్జీ3 ఏరియాలోని నాయకుల్లో గ్రూపుల లొల్లి రామగిరి గెస్ట్‌హౌసులో వివిధ అధికారుల ముందే సోమవారం తారాస్థాయికి చేరింది. వివరాలల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలో గతంలో పని చేసి ఇటీవలే ఆర్జీ2 ఏరియాకు బదిలీపై వెళ్ళిన జీయంను సన్మానించడంలో భాగంగా సన్మాన కార్యక్రమంను గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు సమాచారం. అయ్యితే ఈ సన్మాన కార్యక్రమంకు కొద్ది నిమిషాల సూమారుగా 6 గంటల సమయం, ముందు సింగరేణిలోని వివిధ అధికారుల ముందు గుర్తింపు సంఘంలోని నాయకుల్లో గత కొన్ని రోజులుగా ఎడా పెడా మోహాలతో కొనసాగుతున్న రెండు గ్రూపుల మధ్య లొల్లి తారాస్థాయికి చేరింది. అయ్యితే గత కొన్ని రోజులుగా యూనియన్‌లో రెండు కొన సాగుతు న్నాయి. ప్రస్తుత ఉపాధ్యక్షులు తమకు కనీసం విలువలు ఇవ్వడం లేదని అదే విధంగా తమకు సమాచారం ఇవ్వకుండా ఇటీవలే ఆయా కార్యక్రమాలు చేయ్యడంతో పాటు తమకు ఏ కార్యక్రమంలో గుర్తింపు ఇవ్వడం లేదని మాజీ ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్యల, అలాగే ప్రస్తుత ఉపాధ్యక్షుని మధ్యలో గత కొద్ది రోజులుగా మనస్పర్థలతో ఎడా పెడా మోహాలతో వివిధ కార్యక్రమాలు జరుగుతున్నాయి. అయ్యితే సోమవారం రామగిరి గెస్ట్‌హౌసులో ఈ మనస్పర్థలు కాస్తా వారి గ్రూపులోని నాయకుల మధ్య దూరం పెరిగి తారాస్థాయికి చేరింది. దీంతో ఆర్జీ3 ఏరియాలోని గుర్తింపు సంఘంలోని నాయకత్వంపై రానున్న రోజుల్లో ఏ విధంగా ముందుకెళ్తుందో చూడాలి, అదే విధంగా గుర్తింపు సంఘంపై నాయకత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో.? చూడాలి. అదే విధంగా గత కొద్ది రోజులుగా ఆర్జీ3 ఏరియాలోని గుర్తింపు సంఘంలోని నాయకుల మధ్య ఏం జరుగుతుంది.? రాబోయ్యే రోజుల్లో ఏం జరుగనుంది.? నాయకత్వం కొరవడితో కార్మికుల్లోంచి ఏం వస్తుంది.? రెండు గ్రూపుల వల్ల నష్టం ఎవ్వరికి.? తదితర విషాయాలను టయబకి తీసుకచ్చే ప్రయత్నం చేద్దాం.!

## బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి ఒక సంవత్సరం జైలు శిక్ష

**-కరీంనగర్ కారాగారంకు తరలించిన మెట్‌పల్లి ఎక్సైజ్ పోలీసులు**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి ఎక్సైజ్ పరిధిలోని కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన కె.గంగాధర్ 2012 సం.డిసెంబర్ 12న మొదటి సారిగా గుడుంబ విక్రయ నేరంలో స్థానిక తహసీల్దార్ ముందట బైండోవర్ కావడం జరిగింది. ఆ సమయాన తహసీల్దార్ మళ్ళీ గుడుంబా తయారీ చేసిన, విక్రయం చేసిన రూ.1లక్ష లేదా 1సం. జైలు శిక్ష విధించబడునని తెలిపగా...సదరు వ్యక్తి మళ్ళీ గుడుంబా విక్రయిస్తూ ఎక్సైజ్ సిఐ రాధ ఆధ్వర్యంలో దాడులు నర్వహించిన సమయంలో పట్టుబడగా తహసీల్దార్ ముందట బైండోవర్ చేశారు. కాగా పాత బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను జరిమానా విధించిన రూ.1లక్ష కట్టమని నోటీసులు ఇచ్చిన కూడా సదరు వ్యక్తి జరిమానా కట్టకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. అట్టి వ్యక్తిని సోమవారం ఎస్‌హెచ్‌ఓ ఆధ్వర్యంలో ఆరెస్ట్ చేసి తహసీల్దార్ ముందర హాజరు పరచగా బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను ఒక సంవత్సరం జైలు శిక్ష విధించగా సదరు వ్యక్తిని మెట్‌పల్లి ఎక్సైజ్ పోలీసులు జిల్లా కారాగారం కరీంనగర్‌కు తరలించారు.

## సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమని మల్యాల గ్రామా సర్పంచ్ లంక రాజేశ్వరి సదయ్యలు అన్నారు. సోమవారం గురుపూజోత్సవ సందర్భంగా ఉపాధ్యాయుని పాత్ర కీలకమని ఆమె అన్నారు. గురువులేని సమాజం ఉహకందనిదని భారత తొలి ఉపాధ్యాక్షుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజు సందర్భంగా గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. తన పుట్టినరోజును నేరుగా జరిపే బదులు ఆ రోజును ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరపాలని ఆయన అన్నారు. గురుపూజోత్సవ సందర్భంగా మల్యాల గ్రామపంచాయతీ పరిధిలో గల హై స్కూల్, ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీ, ప్రాథమిక పాఠశాల జగ్గయ్యపల్లెలో పనిచేయుచున్న ఉపాధ్యాయులను ఈ రోజు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి మరియు ఉపాధ్యాయు దినోత్సవ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు, మాజీ జెడ్పీటీసీ లంక సదయ్య, సన్మాన గ్రహీతలైన గుజవేనా మధు హై స్కూల్ ప్రాధానోపాధ్యాయులు, రాజగోపాల్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్వప్న ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీ ప్రధానోపాధ్యాయులు, షబానా ప్రాథమిక పాఠశాల జగ్గయ్యపల్లె ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కేశవర్ధన్‌రెడ్డి, కోటిరెడ్డి, సతీష్, శ్రీనివాస్, ధర్మరాజు, అన్నపూర్ణ, భానుచందర్, ఆర్ శిరీష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసి చైర్మన్ సారయ్య, వార్డు సభ్యులు పంజాల ప్రింయక సురేష్, రేండ్ల నాగేష్, ఏదుల రవి, గ్రామస్థులు, తదితరులు ఉన్నారు.

## 43వ రోజుకు చేరిన వీఆర్‌ఏల నిరవధిక సమ్మె

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ తహసీల్దార్ కార్యాలయం పే స్కేల్ అమలు కోసం విఆర్‌ఏలు చేస్తున్న నిరవధిక సమ్మె 43వ రోజు చేరుకుంది. నాగిరెడ్డిపేట మండలం బొల్లారం గ్రామానికి చెందిన వీఆర్ఏ కె.అశోక్ వీఆర్ఏ పే స్కేల్ అమలు కావడం లేదని మనోవేదనకు గురై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోగా మండల వీఆర్ఏలు శిబిరం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. వీఆర్ఏ అశోక్‌కుమార్ హే అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం జిల్లా కో-కన్వీనర్ నరేందర్ మాట్లాడుతూ గత 42 నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం పోవడంతో మనస్థాపంతో వీఆర్ఏ అశోక్ ఉరి వేసుకున్న ఆత్మహత్య చేసుకున్నాడని ఇది ప్రభుత్వ హత్యగా చూడాలని దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలని వారు అన్నారు. సమ్మె ప్రారంభమైంచి నేటి వరకు 22 మంది వీఆర్ఏలు మృతి చెందారని అయినా ప్రభుత్వం స్పందించడం లేదని ప్రభుత్వం పే స్కేల్ అమలు చేస్తే ఈ మరణాలు జరిగేవి కావని వీఆర్ఏ ఎవరు అధైర్య పడవద్దు అని మన డిమాండ్స్ నెరవేరే దాకా సమ్మె విరమించే ప్రసక్తి లేదని ప్రభుత్వం వెంటనే స్పందించి పే స్కేల్ జీవో విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు చొప్పరి స్వామి, వీఆర్ఏల సంఘం జిల్లా కో- కన్వీనర్ నరేందర్, అనిల్, విష్ణు, హైదర్ కుమార్, రాజయ్య, రజిత, మౌనిక, జ్యోతి తదితరులున్నారు.

## కొనసాగుతున్న న్యాయవాదుల రిలేదీక్షలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా కోర్టును పాలకుర్తి మండలం కన్నాలకు తరలించడానికి




జారీ చేసిన జివో 52ను రద్దు చేయాలని బార్ అసోసియేషన్ పెద్దపల్లి శాఖ ఆద్వర్యంలో చేపట్టిన రిలేదీక్షలు 12 రోజులకు చేరుకున్నారు. ఈ దీక్షకు సోమవారం బిజెపి నాయకుడు గొట్టిముక్కల సురేష్‌రెడ్డి సంఘీభావం తెలిపి మాట్లాడారు. జిల్లా కోర్టును కన్నాలకు తరలించడం న్యాయవాదులకే కాదు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. కన్నాలలో కోర్టుకు అనుకూలంగా లేదన్నారు. ప్రజాప్రతినిధులు తమ స్వంత ప్రయోజనాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని పెద్దపల్లి పట్టణం సమీపంలోనే నిర్మించాలన్నారు. న్యాయవాదులు సత్యనారాయణరెడ్డి, సురేష్ బాబు, క్రాంతిసింగ్, ఫణికుమార్, రమాదేవి, రవీందర్ తదితరులున్నారు.

## అర్విన్ ట్రీ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:



ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక అర్విన్ ట్రీ పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలల చైర్మన్ బి.రమణారావు, డైరెక్టర్ విజయలక్ష్మి పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్ని రంగాలను తీర్చిదిద్దేది కేవలం ఒక ఉపాధ్యాయ వృత్తి మాత్రమేనన్నారు. తొలి గురువు తల్లిదండ్రులేనని, వారిని ప్రతినిత్యం పూజించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

## వినాయక పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి పట్టణంలోని 3 వ వార్డు , 8 వ వార్డులో నిర్వహించిన గణపతి పూజలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంఒలో కౌన్సిలర్లు లైసెట్టి బిక్షపతి, టిఆర్ఎస్వి జిల్లా కో ఆర్డినేటర్ కొయ్యడ సతీష్, నాయకులు కాశపాక వ ఆసు, వెన్నం రవీందర్, పల్లె మధు, నిఖిల్, మనోజ్‌లున్నారు.

## వినాయక మండపాల్లో అన్నదానాలు

మల్యాల, ప్రభాత వార్త:



గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మల్యాలలో గణేష్ మండపాల వద్ద సోమవారం పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం అన్నదానాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్యాలలోని సాయి శ్రీనివాస విద్యాలయంలో నెలకొల్పిన గణేష్ మండపం వద్ద మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల, సర్పంచ్ సుదర్శన్, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస్‌తో పాటు స్థానిక నాయకులు హజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాల థయానంద్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సంగోజీ చెరువు కట్ట మరామ్మత్తు

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురు మామిడి మండలం ఇందుర్తి, గాగిరెడ్డిపల్లి గ్రామాల మధ్యగల సంగోజీపేట చెరువు కట్ట మరామ్మత్తు పనులు ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు సోమవారం రోజున ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి పనుల్ని ప్రారంభించారు. చెరువు కట్టపై ప్రమాదకర గుంతలు ఎక్కువగా ఉండటం వలన నిత్యం వాహనాల రాపోకలకు, పాఠశాలల బస్‌లకు తీవ్ర ఇబ్బందుల దృష్ట్యా, దాదాపు 150 ట్రిప్పుల మొరం పోయించినట్లు సర్పంచ్ వెంకటేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సన్నీల్ల వెంకటేశ్, ఉపసర్పంచ్ అన్నాడి మల్లిఖార్జున్‌రెడ్డి, నాయకులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, మామిడి అంజయ్య, అందె సుజాత, ఎస్‌కే సిరాజ్, కల్వల సంపత్‌రెడ్డి, సురేష్, అందె పోచయ్య ఆకుల మొగిలి తదితరులు పాల్గొన్నారు. సంగోజీ పేట చెరువు కట్టపై పూర్తి స్థాయిలో మొరం పోయించి ఇబ్బందులు తొలగించిన ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్‌కు ఇరు గ్రామాల గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# స్వచ్ఛ గురుకుల్‌ను విజయవంతం చేయాలి

### - స్వచ్ఛ గురుకుల వారోత్సవాల్లో పాల్గొన్న ఎంపీపీ పడిగెల మానస

తంగళపల్లి, ప్రభాతవార్త :




ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వచ్ఛ గురుకుల వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఎంపీపీ పడగల మానస రాజు మండలంలోని ఇందిరమ్మ కాలనీ, గ్రామంలో ఉన్న సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, ట్రైబల్ సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో పరిశుభ్రతపై నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ స్వచ్ఛ గురుకుల కార్యక్రమంలో భాగంగా వారం రోజుల పాటు జరిగే కార్యక్రమాలను అందరం కలిసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తద్వారా మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. స్వచ్ఛ గురుకులంలో భాగంగా గురుకుల పాఠశాలలో ఉన్నటువంటి తరగతి గదులు, వంటశాలలను విద్యార్థులు నిద్రించే గదులను, వాష్ రూమ్ ్ర తదితర ప్రాంతా లను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి పాఠశాలలోని వంట గదిని, వంటను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి గురుకుల విద్యార్థి మీద రాష్ట్ర ప్రభుత్వం ఒక సంవత్సరానికి రూ.లక్షా 25 వేలు ఖర్చు చేస్తుందన్నారు. ప్రిన్సిపాల్ శకుంతల మాట్లాడుతూ కళాశాలలకు ఇంకా ఏమేమి అవసరాలు ఉన్నాయో, కళాశాల స్పెషల్ ఆఫీసర్, చేనేత జౌళిశాఖ జిల్లా అధికారి సాగర్‌కు వివరించారు. స్థానిక సర్పంచ్ బైరి శ్రీవాణి రమేష్ మాట్లాడుతూ స్వచ్ఛ గురుకుల్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని విద్యార్థులు, ఉపాధ్యా యులకు సూచించారు. ఉపాధ్యాయులు ఉపాధ్యాయ దినోత్సవ శుభా కాంక్షలు తెలిపి విద్యార్థులందరూ జీవితాల్లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో లచ్చాలు, స్థానిక ఎంపిటిసి సిలివేరి ప్రసూన నర్సయ్య, గురుకులాల ప్రధాన ఆచార్యులు దర్శనాల పద్మ, శకుంతల, కళాశాల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు సలీం, కోడిపల్లి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మెస్ చార్జీ, స్కాలర్‌షిప్‌లు పెంచకుండే ప్రగతిభవన్ ముట్టడిస్తాం

### బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.రాజ్‌కుమార్

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలోని వివిధ విద్యాలయాల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బిసి విధ్యార్థుల మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లు పెంచకుంటే ప్రగతిభవన్ ముట్టడిస్తామని జాతీయ బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.రాజ్‌కుమార్ హెచ్చరించారు. సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద విధ్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ తీసుకువచ్చిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పథకాన్ని నీరుగార్చేలా వ్యవహరించడం తగదన్నారు. కళాశాల హాస్టల్ విధ్యార్థులకు 1500 రూపాయల నుంచి 3000 రూపాయల వరకు 3నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి 2 వేల వరకు, 8 నుంచి 10 తరగతుల వరకు 1100 నుంచి 2000 వరకు పెంచాలని డిమాండ్ చేశాసు, స్కాలర్‌షిప్‌లను 6500 రెంయి 20 వేల రూపాయలకు పెంచాలన్నారు. గురుకుల పాఠశల విధ్యార్థుల కాస్మోటిక్ చార్జీలను బాలబాలికల వేర్వేరుగా 400 వరకు పెంచాలని, ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీ, ఇంటర్ కాలేజీ కోర్సులో చదివే ఈబిసి విధ్యార్థుల ఫీజులను ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎస్టీ, బిసి, ఈబిసి మైనార్టీ విధ్యార్థుల గత రెండేళ్ల ఫీజు బకాయిలు 3500 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్‌రాజు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఆది మల్లేషం, జాతీయ బిసి యువజన సంఘం అధికార ప్రతినిధి సర్దార్ రణధీర్‌సింగ్, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్ శ్రీనివాస్, నితిన్, కొల్లూరు భార్గవ్ తదితరులున్నారు. ,

## జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా అయిదుగురి ఎంపిక

చిగురుమామిడి, ప్రభాతవార్త





జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా చిగురుమామిడి మండలం నుండి అయిదుగురు ఉపాధ్యాయులు ఎంపిక అయినట్లు మండల విద్యాధికారి కొమ్మెర శ్రీనివాస్‌రెడ్డి సోమవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. వీరు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా గురుపూజోత్సవం పురస్కరించుకొని మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న అయిదుగురు ఉపాధ్యాయులు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనట్లు వారు తెలిపారు. ఇందులో జిల్లా పరిషత్ పాఠశాల నవాబుపేట నుండి రామక మల్లినాథశాస్త్రి, ఇందుర్తి జిల్లా పరిషత్ పాఠశాల నుండి ఎస్ రఘుపతిరెడ్డి, చిగురుమామిడి జిల్లా పరిషత్ పాఠశాల నుండి భాగవతం రమేష్, ముదిమాణిక్యం ఉన్నత పాఠశాల నుండి ఏ కుమారస్వామి, ఉల్లంపల్లి, కాశవాడ మండల ప్రాథమిక పాఠశాల నుండి ఇనుకొండ లింగారెడ్డిలు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనట్లు తెలిపారు. వీరి ఎంపిక పట్ల విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

## మాజీ ఎమ్మెల్సీకి మతిభ్రమించి కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడు

### - జడ్‌పిటిసి శ్రీనివాస్ రెడ్డి

శంకరపట్నం, ప్రభాత వార్త:



మాజీ ఎమ్మెల్సీ దిలీప్ కుమార్‌కి మతిభ్రమించి సిఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడని శంకరపట్నం జడ్‌పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట మహిపాల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... బిజెపి నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ దిలీప్ కుమార్ ఈనెల 4న నిర్వహించిన బిజెపి ప్రజాగోస యాత్రలో పాల్గొని సిఎం కేసీఆర్, ఎమ్మెల్యే రసమయి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సిఎం కేసీఆర్ పేద, బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గత పాలకుల కంటే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. ఇప్పటికైనా అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని హితవు పలికారు. లేకుంటే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పులికోట రమేష్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు పెద్ది శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు కొండ్ర రాజయ్య, సంపత్, రంజీత్ రావు, నాయకులు కోటిలింగం, సతీష్ రెడ్డి, సంపత్, నాగయ్య, తిరుపతి రెడ్డి, కుమార్, శ్రీకాంత్, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన పెద్దపల్లి డిసిపి

**గోదావరిఖని/యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక నిమజ్జనాలు జరిగే గోదావరిఖనిలోని గోదావరి బ్రిడ్జీని పెద్దపల్లి డిసిపి రూపేష్, గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్, గోదావరిఖని టూటౌన్ సిఐ కూచన శ్రీనివాస రావులతో కలిసి బ్రిడ్జీ వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని సూచించారు. నిమజ్జనానికై బ్రిడ్జీ వద్ద భారీ క్రేన్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నవరాత్రుల్లో ముఖ్యమైన 9వ రోజు, 11వ రోజు భద్రతాపరంగా మరింత కట్టుదిట్టం చేస్తామని వెల్లడించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రించేందుకు ఏర్పాట్లు చేస్తామని అన్నారు. భద్రత ఏర్పాట్లలో లా అండ్ ఆర్డర్‌తోపాటు వివిధ శాఖల అధికారులు కూడా పర్యవేక్షిస్తున్నారని అన్నారు. నిమజ్జనం దృష్ట్యా ట్రాఫిక్ మళ్లింపుపై ప్రత్యేకంగా దృష్టి సారించామని అన్నారు.



# నూతన జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిగా డా.టి.గోపాలకృష్ణమూర్తి



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** నూతన జిల్లా పశువైద్య,పశుసంవర్ధక శాఖ అధికారిగా డా.టి.గోపాలకృష్ణమూర్తిని జిల్లా కార్యాలయంలో సోమవారం తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరియన్స్ అసోసియోషన్ ఆద్వర్యంలో ఘనంగా బోకెతో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగేంధర్‌రెడ్డి, ఉపాద్యాక్షులు ఆనంద్, గరిగంటి రవి, దైవ వీణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరి రాజకుమార్, సభ్యులు ఎం.శ్రీనివాస్‌బాబు, ఖలీల్ షకీల్ ఖాన్, సంతోష్ కొండల్, కార్యాలయపు సీనియర్ అసిస్టెంట్లు సంతోష్, శైలజ, శ్రావణి ఆఫీస్ సబార్డినేట్ అజిమ్ పాల్గొన్నారు. అనంతరం గురువుల పూజోత్సవం సందర్భంగా సహాయ సంచాలకులు డా.బోనగిరి నరేష్‌ను ఘనంగా సన్మానించారు.

# ఎల్ఐసీ ఏజెంట్ల ధర్నాకు ఎమ్మెల్యే సతీష్‌కుమార్ మద్దతు

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** ఎల్ఐసీ ఏజెంట్లు చేస్తున్న శాంతియుత ధర్నా, నిరసన కార్యక్రమానికి హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ సోమవారం రోజున దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. గత వారం రోజుల నుండి ఎల్ఐసీ భీమా వారోత్సవాలకు హాజరు కాకుండా ఐఆర్‌డీఏ విధానాలను నిరసిస్తూ ఎల్ఐసీ ఏజెంట్లు బ్రాంచీ ఆవరణంలో శాంతియుత నిరసన చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇందులో భాగంగా సెప్టెంబర్ 5వ తేదీ ఏజెంట్స్‌డే సందర్భాన్ని పురస్కరించుకొని ఒక రోజంతా నిరసన కార్యక్రమం చేపట్టి విధులకు, పాలసీదారులకు, ఆఫీస్‌కు అందించే అన్ని సేవలకు ఏజెంట్లు దూరంగా ఉఉన్నారు. ఇట్టి కార్యక్రమానికి మద్దతు తెలపటానికి వచ్చిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్ఐసీ ఏజెంట్లు ఎన్నో కష్ట, నష్టాలను ఓర్చుకొని ప్రజాసేవ చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ నిర్ణయాల వలన ఏజెంట్లు, పాలసీహోల్డర్లు నష్టపోవాల్సి వస్తుందని, ఏజెంట్ల పక్షాన నిలబడటానికి ఒక ఎమ్మెల్యేగా తాను, టీఆర్ఎస్ పార్టీ సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. ఇట్టి ఏజెంట్ల ధర్నా, నిరసన కార్యక్రమానికి బ్రాంచీ ఉన్నత అధికారులు, సిబ్బంది సైతం ఏజెంట్ల ధర్నాకు సంఘీభావం తెలిపారు. పాలసీదారుల పాలసీలపై బోనస్‌రేటు పెంచాలని, పాలసీల ప్రీమియంపై జీఎస్టీ ఎత్తివేయాలని, ఏజెంట్ల మనుగడను దెబ్బతీసే నిర్ణయాలను ఐఆర్‌డీఓ వెనక్కి తీసుకోవాలని, పాలసీదారుల లోన్‌పై వడ్డీ తగ్గించాలని, అయిదు సంవత్సరాలు దాటి ల్యాప్స్ అయిన పాలసీలను పునరుద్దరించుకోవటానికి అవకాశం ఇవ్వాలని ఏజెంట్లు ధర్నా, నిరసన ద్వారా తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్ల సంఘ అధ్యక్షులు పొల్సాని బాపురావు, ప్రధాన కార్యదర్శి వేముల వీరస్వామి, కోశాధికారి గౌరబోయిన కొమురెల్లి, ఏజెంట్లు దూడం నాగభూషణం, బాషవేని రాజయ్య, కర్ర దామోదర్, అన్నాడి మల్లారెడ్డి, గట్టు రాములు, రామాచారి, ఎల్ రాములు, ఏవివి రెడ్డి, తుమ్మ సత్తయ్య, గంట సమ్మయ్య, వి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## కార్పోరేట్ పోకడలతోనే ఎల్ఐసి సంస్థ మనుగడ ప్రశ్నార్ధకం

**- ఎల్ఐసి ఉద్యోగుల పోరాటానికి మంత్రి గంగుల కమలాకర్ మద్దతు**

**కరీంనగర్‌ప్రతినిధి, ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ పోకడలతోనే ఎల్ఐసి సంస్థ మనుగడను ప్రశ్నార్ధకం చేసిందని రాష్ట్ర బిసి, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. సోమవారం ఎల్ఐసి ఏజెంట్ల జేఏసీ ఆద్వర్యంలో కరీంనగర్‌లోని కార్యాలయం వద్ద శాంతియుత నిరసన ధర్నాకు మంత్రి గంగుల కమలాకర్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. సేవా సంస్థ ఎల్ఐసిని బిజెపి ప్రభుత్వం రోడ్డు మీదికి తీసుకోచ్చిందని మండిపడ్డారు. టిఆర్ఎస్ కార్యకర్తలకు , రైతులకు ఎల్ఐసి నుంచి బీమా సౌకర్యం కల్పించారన్నారు. పేదల సంపాదనను గద్దల లాంటి పెద్దలకు పంచి పెడుతోందని విమర్శించారు. దుర్మార్గంగా గర్బాద్యాన్స్‌తో పాటు చనిపోతే కూడా 18 శాతం జిఎస్‌టి వసూలు చేస్తుందని మండిపడ్డారు. జిఎస్టీ ద్వారా సంపాదించిన సంపద అంబానీ ఆదానీలాంటి పెద్దలకు పెడుతోందన్నారు. ఏ పోరాటమైనా కరీంనగర్ నుంచి ప్రారంభమవుతోందన్నారు. ఎల్ఐసి ఉద్యోగులకు టిఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. ఢిల్లీలో చేసే పోరాటానికి సొంత ఖర్చులతో పంపిస్తానని హామీ ఇచ్చారు.



# బతికుండగానే అన్‌లైన్‌లో మృతి చెందినట్లు నమోదు..!

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :** వితంతు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న ఓ మహిళకు పెన్షన్ రాకపోవడంతో...అన్‌లైన్‌లో తనిఖీ చేయగా మృతిచెందినట్లు నమోదు కనిపించడంతో...సదరు మహిళ అయోమయంలో పడేసిన సంఘటన మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో చోటు చేసుకుంది. వివరాళ్ళోకి వెళితే...జగ్గాసాగర్‌కు చెందిన కోనపురం భూదవ్వ అనే వృద్ధురాలి భర్త గంగారెడ్డి గత ఏడాది క్రితం మృతి చెందగా...సదరు వృద్ధురాలు వితంతు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకుంది. ఇటీవల నూతనంగా వచ్చిన పెన్షన్ లబ్దిదారుల లిస్టులో పేరు లేకపోవడంతో ఎంపిడిఓ కార్యాలయంకు వెళ్ళి అన్‌లైన్‌లో పరిశీలించగా....అన్‌లైన్‌లో భూదవ్వ మృతి చెందినట్లు ఉండడంతో పెన్షన్ రాలేదని కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఈ విషయమై భూదవ్వ జగిత్యాల 'ప్రజావాణి'లో సోమవారం ఫిర్యాదు చేసింది. అలాగే మండలంలోని ఆత్మకూర్‌కు చెందిన ఒకరిది, మరో ఇద్దరు ఇతర గ్రామాలకు చెందిన వారికి ఇదే సంఘటన చోటు చేసుకుంది. ఈ విషయమై ఎంపిడిఓ భీమేష్‌రెడ్డిని 'ప్రభాతవార్త' వివరణ కోరగా...మీ సేవ డాటా ఆధారంగా చనిపోయినట్లు చూపిస్తుందని...సరి చేయడానికి డిఆర్డీఏ హైదారాబాద్ వారికి వివరాలు పంపడం జరుగుతుందని తెలిపారు. ఏది ఏమైనా ఇలా బతికుండగానే చనిపోయినట్లు అన్‌లైన్‌లో నమోదు కావడం ఎవరి తప్పిదమో కానీ ...సదరు వ్యక్తులు మనోవేదనకు గురవుతున్నారు.



## రాజన్న సేవలో వేములవాడ మెజిస్ట్రేట్ ప్రతీక్ సిహాగ్



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని వేములవాడ మెజిస్ట్రేట్ ప్రతీక్ సిహాగ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. సోమవారం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించి స్వామివారి ప్రసాదం అందించారు. వారివెంట ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు ఉన్నారు.

## సింగరేణి ఆర్జీ I జిఎంను కలిసిన సింగరేణి బ్యాక్ వర్డ్ క్లాస్ ఎంప్లాయీస్ అసోసియేషన్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని జిఎం ఛాంబర్‌లో జిఎం కల్వల నారాయణను సింగరేణి బ్యాక్ వర్డ్ క్లాస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బిసి రిజర్వేషన్ అమలుకై చేపట్టాల్సిన ప్రణాళికలు, సింగరేణిలో లైజన్ అధికారి నియామకం, బిసి బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, ఏరియాల వారీగా బిసి వెల్ఫేర్ ఆఫీస్ వసతి కల్పించాలని, సింగరేణిలో బ్యాక్ వర్డ్ ఎంప్లాయీస్ సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయనను కోరారు. అనంతరం జిఎంను అసోసియేషన్ నాయకులు శాలువాలతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం ఎం.రాంమోహన్‌ను ఎగ్జిక్యూటీవ్ కమిటీ మెంబర్‌గా, పిఓఎ దేవాచారిని ఆర్జీ 1 ఏరియా కోశాధికారిగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ పంజాల శ్రీనివాస్, బిసి అధికారులు ఎస్ఓటూజిఎం ఎం.రాంమోహన్, డిజిఎం పర్సనల్ లక్ష్మినారాయణ, లెవన్ గ్రూప్ ఏజంట్ చిలక శ్రీనివాస్, అధికారులు మదన్ మోహన్, చంద్రశేఖర్, ప్రభాకర్, గోవింద రావు, రమేష్, బంగారు సారంగపాణి ఉన్నారు.

## గణనాథుని దయ, కృపా సింగరేణి సంస్థపై ఉండేలా దీవించాలి

**- సింగరేణి ఆర్జీ I జిఎం కల్వల నారాయణ - గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జిఎం దంపతులు**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** గణనాథుని దయ, కృపా సింగరేణి సంస్థపై ఉండేలా దీవించాలి, కంపెనీ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు నెరవేరాలని సింగరేణి ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ వేడుకున్నారు. సింగరేణి ఆర్జీ 1 ఏరియా పరిధి సింగరేణి ఏరియా ఆసుపత్రిలో గణేష్ నవరాత్రుత్సవాల్లో భాగంగా నెలకొల్పిన గణనాథుని వద్ద ఏరియా జిఎం కల్వల నారాయణ, సేవా అధ్యక్షురాలు పద్మ నారాయణ దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉద్యోగులందరినీ స్వామివారు చల్ల చూపులతో కరుణించాలని, ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి వేడుకున్నారు. తదనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్, బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, అధికారులు జిఎం క్వాలిటీ కెవి రావు, ఎస్ఓటూజిఎం రాంమ్మోహన్, డిజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ, డివైసిఎంఓ కిరణ్ రాజ్‌కుమార్, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, స్టేట్ అధికారి బాలసుబ్రహ్మణ్యం, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, ఫిట్ సెక్రటరీ రత్నమాల, యాదవ రెడ్డి తదితరులున్నారు.

# విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కల్గియుండాలి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** పాఠశాల దశలోనే విద్యార్థులు స్వచ్ఛతపై అవగాహన కల్గియుండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. చిన్న బోనాలలోని గురుకుల పాఠశాలలో స్వచ్ఛ గురుకుల కార్యక్రమం సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజులపాటు గురుకుల స్వచ్ఛ వారోత్సవాలు నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని 100శాతం స్వచ్ఛతలో జిల్లాను మొదటి స్థానం నిలిచేలా కృషి చేయాలని అన్నారు. నీటి నిల్వ ఉన్న చోట నీరు నిల్వఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయిలకు సూచించారు. విద్యార్థులు స్వచ్ఛతపై అవగాహన కల్గి ఉంటే ప్రతి పనిలో స్వచ్ఛత అలవర్చుకుంటారిని అన్నారు. గురుకుల పాఠశాలలో వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టడమే ధ్యేయంగా కార్యక్రమం నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, స్థానిక కౌన్సిలర్ బోల్గం నాగరాజు, వంగ రవి, మాజి ఏఎంసి డైరెక్టర్ బండారి శ్యామ్ టిఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు సాయి, పాఠశాల ఉపాధ్యాయిలు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారిన వేళ

**- న్యూ మిలీనియం పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం**






**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం ప్లే స్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలను భోధించారు. భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం అనవాయితీ, అందులో భాగంగానే పట్టణంలోని న్యూ మిలీనియం ప్లే స్కూల్‌లో పిల్లలు ఉపాధ్యాయులుగా మారి విద్యాభోధన చేశారు. అంతేకాకుండా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని పాటలు, డ్యాన్సులు చేస్తూ పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వీణవంక ఎంపిపి న్యూ మిలీనియం విద్యాసంస్థల వైస్ చైర్మన్ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.... భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని న్యూ మిలీనియం ప్లే స్కూల్‌లో విద్యార్థులు అధ్యాపకులుగా మారి విద్యాభోదన చేయడం వారి చిన్ని చిన్ని అడుగులతో నృత్యాలు చేస్తూ ఉపాధ్యాయులను సైతం ఆశ్చర్యానికి గురి చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం ఆమె అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం న్యూ మిలీనియం స్కూల్స్ చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ..... చిన్నతనం నుండే విద్యార్థులు క్రమశిక్షణ అలవాటు చేసుకుని తల్లిదండ్రులను, గురువులను గౌరవిస్తూ ముందుకు సాగాలని నేడు సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలతో పిల్లలు తమ అద్భుతమైన ప్రతిభను కనబరిచి ఉపాధ్యాయులను సైతం ఆశ్చర్యపరచడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. గురువును మించిన దైవం లేరని విద్యార్థులు బంగారు బాటలో పయనించాలంటే ఉపాధ్యాయుల పాత్ర సమాజంలో కీలకమని కాబట్టి ప్రతి ఉపాధ్యాయుడిని గౌరవంగా పూజించడం నేర్చుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వరుణ్ రెడ్డి, న్యూ మిలినియం హైస్కూల్ విశ్వనాథ రెడ్డి, టీచర్స్ లావణ్య, మాధవి, గౌరీ, మమత, మినహాజ్, పావని, సౌజన్య, స్వప్న, శారద, రాజేశ్వరి, కిరణ్, శ్రీకాంత్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెంట్లను గౌరవిస్తేనే ఎల్ఐసికి మనుగడ

**- సంస్థ నిధులు కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టే కుట్ర**

**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి**



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** భారతీయ జీవిత భీమా సంస్థ(ఎల్ఐసి)కి ఏంజెంట్లే మూల స్తంభాలని వారిని గౌరవిస్తేనే సంస్థ మనుగడ కొనసాగించగలదని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని జీవిత భీమా శాఖ కార్యాలయం ఎదుట ఎల్ఐసి ఏజెంట్లు నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ఐసి సంస్థలో పేదలకు దాచుకున్న సొమ్మును కార్పొరేట్ శక్తుల పరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం కుట్రపూరితమైన చర్యని మండిపడ్డారు. 8 ఏండ్ల బిజెపి ప్రభుత్వంలో పేద, సామాన్య, మద్య తరగతి ప్రజలపై భారం మోపి ఆదాని, అంబానిలు ప్రజలు సొమ్మును దోచిపెడుతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఆర్థిక పరిపుష్టి గల ఎల్ఐసి సంస్థ నిధులను దేశ ప్రయోజనాలకు వాడుకోవాల్సిందే పోయి, ప్రైవేట్ పరం చేసే దిశగా కేంద్రం కుట్రలు చేస్తుందని అన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటికరణ చేసేందుకు పూనుకుందని ఆరోపించారు. దొంగే దొంగ దొంగ అన్నట్టుగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తే ఉచితాలు అనే నెపంవేసి వాటిని రద్దు చేయాలని కేంద్రం ఒత్తిడి చేస్తుందని, కానీ గత ఎనిమిదేండ్లుగా 10 లక్షల కోట్లుకు పైగా ప్రజా సొమ్మును కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం దోచిపెట్టి మాఫీ చేసిందని ఆరోపించారు. ఎల్ఐసి ని నేడు ఐపిఓ పేరుతో ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టడానికి మోడి ప్రభుత్వం పూనుకోవడం దారుణమన్నారు. ఈ చర్యను పాలసీదారులు, ప్రజలు, ఉద్యోగులు ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రైవేటీకరణ ద్వారా రాబోయో కాలంలో దేశ మౌలిక రంగంలో ఎల్ఐసి పెట్టుబడులు క్షిణిస్తాయని, అభివృద్ది కుంటుపడుతుందని, డిపాజిట్లకు భద్రత ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. సంస్థను కాపాడుకోవడానికి ఏజెంట్లు నిరసన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. ఏజెంట్ల సమంజసమైన అన్ని డిమాండ్ ను సంస్థ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఏజెంట్ల సంఘం అధ్యక్షులు ఏ.వెంకటస్వామి, కార్యదర్శి పి.ఐలయ్య, కోశాదికారి జె మల్లయ్య, మాజీ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, ఏలూరి సత్యం, 200 మందికి పైగా ఏజెంట్లు పాల్గొన్నారు.



## ఆల్ఫోర్స్ అధ్యాపకునికి డాక్టరేట్ ప్రధానం



**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:** కాకతీయ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. మంజుల పర్యవేక్షణలో ఆటో క్యూరేషన్ ఆఫ్ బెస్ట్ ఫోటోస్ ఫ్రం లార్జ్ వల్యూమ్ డాటా బేస్ యూసింగ్ మిషన్ లెర్నింగ్ శీర్షికన సమర్పించిన పరిశోధన గ్రంథానికి పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి. మల్లారెడ్డి కంప్యూటర్ అధ్యాపకులు పి. వెంకటేశ్వర్లుకు డాక్టరేట్ ప్రకటించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డి, ప్రిన్సిపాల్, ఆధ్యాపక బృందం అభినందించారు.

## హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన కార్పొరేటర్



**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:** హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన కరీంనగర్‌కు విచ్చేసిన వి. వేణుగోపాల్‌ను సోమవారం బాల్య మిత్రుడు బల్మూరి విజయ సింహ రావు ఇంటిలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావుతో కలిసి 18వ డివిజన్ కార్పొరేటర్ సుధగోని మాధవి – కృష్ణగౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు.

## కరాటేలో మెడల్స్ సాధించిన విద్యార్థులకు సత్కారం

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణంలోని శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ముగ్గురు విద్యార్థులు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్ సాధించగా సోమవారం విద్యార్థులను స్కూల్ ప్రిన్సిపాల్ సుదేశ్ కుమారి మెడల్స్ సర్టిఫికేట్ ప్రదానం చేసి బోకే అందజేసి సన్మానించారు. ఈ సందర భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న సూర్య జయ్ చందర్ గోల్డ్ మెడల్, ఎస్.ఆర్యనందన్ సిల్వర్ మెడల్, 6వ తరగతి చదువుతున్న ఎస్.అర్జున్ బ్రాంజ్ మెడల్స్ సాధించారని తెలిపారు. కరీంనగర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 2, 3, 4 న జరిగిన అటల్ బిహారీ వాజ్‌పేయ్ మెమోరియల్ కప్ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పలు మెడల్స్‌ను హైకోర్టు జస్టిస్ ఇవి.వేణుగోపాల్, జాతీయ ప్రధాన కార్యదర్శి రజనీష్ చౌదరి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను శ్రీచైతన్య స్కూల్ చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, జిఎల్ఆర్ లక్ష్మణ్‌రావు, రీజినల్ ఇంచార్జి ముద్రకోల రాజు, ప్రిన్సిపాల్ సుదేష్ కుమారి, డిన్ శేఖర్, ప్రైమరీ ఇంచార్జి సౌజన్య, పిపిటి ఇంచార్జి మమత, ఏవో సుధీర్ అభినందించారు.



## చందుర్తి మండలంలో పోషణ మాసం ర్యాలీలు

చందుర్తి, ప్రభాతవార్త : ఐసిడిఎస్, అంగన్వాడీ ఆధ్వర్యంలో ఈ నెల 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు పోషణ మహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని చందుర్తి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నిర్మలాదేవి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ నిర్మలా దేవి మాట్లాడుతూ పోషణ మాసోత్సవం సందర్భంగా ఈ నెల 30వ తేదీ వరకు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సోమవారం రోజున చందుర్తి మండలంలో అన్ని గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులు, మహిళలతో ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల ఏడవ తేదీలోపు చిన్నారుల ఎత్తులు, బరువులు తీయడం జరుగుతుందన్నారు. తల్లి పిల్లల ఆరోగ్య సంరక్షణ కోసమే పోషణ మాసోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఆరోగ్యలక్ష్మి పథకంలో మంచి పౌష్టికాహారం, కూరగాయలు, ఆకుకూరలతో కూడిన ఆహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మజీద్, ఎంపిడివో రవీందర్, వైద్యాధికారి పావని, ఐకెపి ఏపీఎం రజిత, అంగన్వాడీ ఉపాధ్యాయులు భూజ్యోతి, మంజుల, అనసూర్య, ఆరోగ్య సిబ్బంది రమాదేవి, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘం సీఏలు పాల్గొన్నారు. అలాగే మిగతా గ్రామాల్లో కూడా అంగన్వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

చందుర్తి, ప్రభాతవార్త : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన కట్కూరి ముఖేష్, లక్ష్మీనారాయణ, అక్కపల్లి యాదగిరిని అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు దుమ్ము అంజయ్య ఆధ్వర్యంలో సోమవారం చందుర్తి ప్రాథమిక పాఠశాలలో సన్మానించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ డివిజన్ అధ్యక్షులు దుమ్ము అంజయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడం శుభపరిణామమన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, చందుర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వికృతి లక్ష్మీనారాయణ, నాయకులు బైరగోని రమేష్, గుడిసె రమేష్, మొగిలి రవి, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మూడపల్లి, బండపల్లి, మర్రిగడ్డ, జోగాపూర్ తదితర గ్రామాల్లో ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చిలుక అంజిబాబు, మ్యాకల పర్శరాములు, విద్యాకమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.



## డీజిల్ అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

**- బిజెపి పట్టణ అధ్యక్షులు సంతోష్‌బాబు**

వేములవాడ, ప్రభాతవార్త : వేములవాడ మున్సిపల్‌లో డీజిల్ అవకతవకలకు పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ రేగుల సంతోష్‌బాబు డిమాండ్ చేశారు. మున్సిపల్‌లో డీజిల్ అవకతవకలపై సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వేములవాడ బిజెపి పట్టణశాఖ పక్షాన ధర్నాలు నిర్వహించడం జరిగిందన్నారు. మూడు నెలల క్రితం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చామని అయినా మున్సిపల్ తీరు మారడం లేదన్నారు. గత మూడు నాలుగు రోజులుగా వేములవాడ మున్సిపల్‌లో డీజిల్‌పై దాదాపుగా 8 నుండి 9 లక్షల మేరకు అవకతవకలు జరిగినట్లు మీడియాల్లో కథనాలు రావడం ఇప్పటి వరకు అధికారులు గానీ చైర్‌పర్సన్‌గానీ స్పందించకపోవడం కథనాలకు బలం చేకూరుస్తుందన్నారు. గతంలో ఈ విధంగా జరిగిన సందర్భంలో బీజేపీ పోరాటం వల్ల బాధ్యులు డబ్బులు చెల్లించిన సంఘటనలు ఉన్నాయన్నారు. కానీ కొందరికి ఇది పరిపాటిగా మారిందన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజల్లో నమ్మకాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ముప్పిడి శ్రీనివాస్, బిజెపి నాయకులు అన్నారం శ్రీనివాస్, రామతీర్థపు హరీష్, గడ్డమీది శ్రీనివాస్, పాల్గొన్నారు.



## 88 కోట్లతో 68 కోట్ల చేప పిల్లల పంపిణీ

**- గుడిచెరువులో చేప పిల్లలు వదిలిన ఎమ్మెల్యే రమేష్‌బాబు**

వేములవాడ, ప్రభాతవార్త : సమీకృత మత్స్య అభివృద్ధిలో భాగంగా రూ.88 కోట్లతో 68 కోట్ల చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టినట్లు వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. వేములవాడ గుడిచెరువులో 67,700 చేప పిల్లలను జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవిలతో కలిసి ఎమ్మెల్యే రమేష్‌బాబు వదిలిౌఎట్టారు. ఈ సందర్భంగా ఎమె ్మల్యే మాట్లాడుతూ మత స్యకారులకు ప్రభుత్వం అన్ని రకాలుగా సాయం అందిస్తోందని, వారికి చేప పిల్లల పంపిణీతో పాటు వాహనాలు ఇచ్చి మత స్య సంపదను పెంచుతోందన్నారు. దీనితో తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో పౌష్టికాహారం పెంపొందించడానికి దోహదపడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మత స్యకారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మత స్య సంపదతో పాటు ఆర్థికాభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మత స్యశాఖ అధికారులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు రక్త పరీక్షలు

వేములవాడ, ప్రభాతవార్త : వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయిపల్లి జడ్పీహెచ్ఎస్‌లో వేములవాడ ఏరియా ఆసుపత్రి ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాల స్వస్థ (ఆర్‌బిఎస్‌కె) కార్యక్రమంలో భాగంగా రక్త పరీక్షలు నిర్వహించారు. హిమోగ్లోబిన్ తకు ౘవగా ఉన్న పిల్లలకు వైద్యులు సలహాలు ఇస్తూ రక్తశాతాన్ని ఏ విధంగా పెంచుకోవాలో పిల్లలకు వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె. ప్రభాకర్ మాట్లాడుతూ పిల్లలందరూ మంచి పౌష్టికాహారం తీసుకోవాలని పరిశుభ్రంగా ఉండాలన్నారు. వేడివేడి పదార్థాలను మాత్రమే తీసుకోవాలని, హోటల్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.సంధ్య, కె.దివ్య, పాఠశాల హెడ్‌మాస్టర్ బూర సదానందం, ఏఎన్ఎం కవిత, ఉపాధ్యాయ బృందం, ఆశావర్కర్లు పాల్గొన్నారు.




## మెరుగైన వైద్య చికిత్స కోసం ప్రభుత్వం కృషి

చందుర్తి, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన అయోధ్య పర్శ రాములు కిడ్నీ వ్యాధితో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉండడంతో విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే రమేష్‌బాబు బాధితునికి రూ.2 లక్షలు ఎల్‌వోసిని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మ్యాకల పర్శరాములు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నాల శ్రీనివాసరావు, నాయకులు బైరగోని రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## గణనాథునికి ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు

చందుర్తి, ప్రభాతవార్త : గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గణేశునికి వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆది శ్రీనివాస్ సోమవారం ప్రత్యేక పూజలు నిర వ్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, ఎంపిటిసిలు మ్యాకల గణేష్, పులి సత్యంగౌడ్, నాయకులు గొట్టె ప్రభాకర్, మర్రి మల్లేశం, పొంచెట్టి శంకర్, మ్యాకల పర్శరాములు, దేవుడు మల్లేశం తదితరులు పాల్గొన్నారు. అలాగే మిగిలిన గ్రామాల్లో గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



## ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

చందుర్తి, ప్రభాతవార్త : చందుర్తి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కట్కూరి ముఖేష్‌ను వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆది శ్రీనివాస్ సోమవారం శాలువాతో సన్మానించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో అన్నింటి కంటే విలువైనది ఉపాధ్యాయ వృత్తి అని అన్నారు. ముఖేష్ ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, ఎంపిటిసిలు మ్యాకల గణేష్, పులి రేణుక సత్యం, నాయకులు గొట్టె ప్రభాకర్, సంటి ప్రసాద్, మల్లేశం, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.



## 5కె రన్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ గురుకుల్‌లో భాగంగా టిఎస్‌డబ్ల్యూఆర్ఎస్‌జెసి బాలురు జమ్మికుంట ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ప్రారంభమై అంబేద్కర్ చౌరస్తా మీదుగా గాంధీ చౌరస్తా నుండి డిగ్రీ కళాశాల వరకు 5కె రన్‌ను జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, జమ్మికుంట టౌన్ సిఐ రామచంద్ర రావు, ఎస్ఐ యూనిస్ అహ్మద్, కౌన్సిలర్లు పాతకాల రమేష్, భోగం వెంకటేష్, ప్రిన్సిపాల్ కుమారస్వామి, సిబ్బంది, డాక్టర్లు ఉడుగుల సురేష్, తులసీదాస్, హెల్త్ అసిస్టెంట్ మహేష్; దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మొదటి రోజులో భాగంగా విద్యార్థుల చేత స్వచ్ఛ గురుకుల ప్రార్థన చేయించారు. తర్వాత చెత్త సేకరణ, వర్గీకరణ చేపట్టారు.



## జమ్మికుంటలో కొనసాగుతున్న ఎల్ఐసి ఏజెంట్ల నిరసన

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

ఎల్ఐసి ఏజెంట్ల న్యాయమైన డిమాండ్లను నేరవేర్చాలని కోరుతూ ఎల్ఐసి ఏజెంట్లు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమం జమ్మికుంటలో ఎల్ఐసి ఆఫీస్ ముందు లియాఫీ నాయకులు ఎల్ఐసి ఏజెంట్లు నిరసన కార్యక్రమం చేపట్టారు. లియాఫీ ఆల్ ఇండియా పిలుపు మేరకు ఎల్ఓ జమ్మికుంట ఆఫీసుల ముందు ఎల్ఐసి ఏజెంట్లు నిరసన తెలిపి ధర్నా నిర్వహి చారు. ఎల్ఐసి ఏజెంట్ల న్యాయమైన డిమాండ్లు ఇవి.... ఏజెంట్ల కమీషన్ తగ్గించకూడదని, పాలసీ దారుల జీఎస్‌టి లోన్ పే తీసివేయాలని, ఏజెంట్ల టర్మిన్యూరెన్స్ పెంచాలని, ఏజెంట్ల మెడీ క్లైమ్ పెంచాలని, పాలసీదారుల బోనస్‌ను పెంచాలని, ఏజెంట్ల బోనస్‌ను పెంచాలని, ఏజెంట్ల గ్రాట్యుటీని పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ లియాఫీ పంజాల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి చందుపట్ల నరసింహా రెడ్డి, కోశాధికారి బాలసాని రవీందర్, ఉపాధ్యక్షులు కొండ తిరుపతి, ఎగ్గేటి కుమారస్వామి, చంద్రగుప్త, పకిడి మొగిళి, జక్క శ్రీనివాస్, ఏబూసి శ్రీనివాస్, కుమారస్వామి, పేరబోయిన రమేష్, స్వామి, రమేష్, ఎల్క దేవాల్ రెడ్డి, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాల జమ్మికుంటలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థుల యొక్క అజ్ఞానాన్ని పటాపంచలు చేసి విజ్ఞాన జ్యోతిని వెలిగించి సమాజానికి ఒక మార్గదర్శకుడిగా దశ దిశ నిర్దేశకుడిగా ఉండేది ఉపాధ్యాయుడేనని కొనియాడారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు పాత్ర అనిర్వచనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రాజశేఖర్, ఎన్‌సిసి కేర్ టేకర్ ఆర్. ఈశ్వరయ్య, ఐక్యూఏసి కో ఆర్డినేటర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, స్టాఫ్ సెక్రటరీ రామ్మోహన్ రావు, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్‌లు డాక్టర్ బి. సువర్ణ, డాక్టర్ టి. శ్రీలత, లైబ్రేరియన్ భీమ్ రామ్ అధ్యాపకులు మహేందర్ రావు, స్వరూప రాణి, రవీందర్, శ్రీనివాస్ రెడ్డి, సుష్మ, ఎన్‌సిసిఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.




## పారమిత విద్యాసంస్థల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:**

స్థానిక నగరంలోని పారమిత, ఎక్స్‌ప్లోరిక, ఐరిస్, విద్యాసంస్థల్లో సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకుని విద్యార్థులు, ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పాటలు, నాటికలు ప్రదర్శించి పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఈ. ప్రసాద రావు మాట్లాడుతూ.... ఉపాధ్యాయ వృత్తి ఆదర్శవంతమైనదని, దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలో ఇమిడి ఉందని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారమిత పాఠశాలల డైరెక్టర్స్, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## బేబి సంరక్షణకు హిమాలయ బేబి ప్యాక్ అందించిన ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యం

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ జమ్మికుంటలో బేబీ సంరక్షణకు ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యం, డాక్టర్ చెరుకు ఆమని రెడ్డితో కలిసి పాప తల్లికి హిమాలయ బేబీ ప్యాక్ అందజేశారు. డాక్టర్ చెరుకు ఆమని రెడ్డి (ఎంబిబిఎస్, డిఎన్‌బి) గైనకాలజిస్ట్ వచ్చిన మొదటి వారంలోనే అత్యంత తక్కువ ప్యాకేజీతో అత్యంత సురక్షితంగా మొదటి సర్జరీ కంప్లీట్ చేశారు. ఈ శుభ సందర్భంగా ఆదిత్య మల్టీ స్పెషాలిటీ యాజమాన్యం, డాక్టర్ ఆమని రెడ్డి బిడ్డ యొక్క రక్షణ కొరకు హిమాలయ బేబీ ప్యాక్ అందజేయగా పాప తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.



## వినాయక మండపాల్లో అన్నదాన కార్యక్రమాలు

**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:**

వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం కొత్తపల్లి మున్సిపల్ పట్టణంలోని పలు వార్డులలో వినాయక మండపాల్లో పూజా, అన్నదాన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెంట కౌన్సిలర్లు వాసాల రమేష్, స్వర్గం నర్సయ్య, గున్నలా రమేష్, ఎస్‌కె బాబా, వేముల శేఖర్, కట్ల సుధాకర్, రుద్ర రాధ, టిఆర్ఎస్ నాయకులు, పట్టణ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యనభ్యసించాలి

**మల్యాల, ప్రభాత వార్త:**

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యనుభ్యసించి సమాజానికి దోహదపడాలని జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని సోమవారం మల్యాల మండలం తాటిపల్లిలోని బాలికల గురుకుల పాఠశాలను అడిషనల్ కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో స్వచ్ఛత కార్యక్రమముల అమలు తీరు పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్యాల తహశీల్దార్ సుజాత, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మ్యాడంపల్లి ప్రభుత్వ పాఠశాలకు బెంచీల బహుకరణ

**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండలం మ్యాడంపల్లిలోని ప్రభుత్వ పాఠశాలకు గ్రామానికి



చెందిన ఒడ్నాల ప్రభాకర్ అనే వ్యక్తి పాఠశాల విద్యార్థులకు సౌకర్యవంతంగా 10 ఫర్నిచర్ బెంచీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను పాఠశాల ఉపాధ్యాయులు, స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్య కమిటి చైర్మన్ మహేందర్, మాజీ సర్పంచ్ రౌతు రవి వర్మ, ఉప సర్పంచ్ కల్లెపు లక్ష్మారెడ్డి, బిజెపి నాయకులు ముదిగంటి రాజు, కొక్కెర మల్లేష్ యాదవ్, యూత్ అధ్యక్షులు చీకట్ల రవీందర్, పి. మల్లేష్, ప్రధానోపాధ్యాయుడు సురేందర్ పాల్గొన్నారు.

## వినాయకుడి పూజల్లో తుల ఉమ

**చందుర్తి, ప్రభాతవార్త**

చందుర్తి మండల కేంద్రంలో రాయల్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన విఘ్నేశ్వరుడికి జడ్పి మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మల్యాల గ్రామంలో కూడా గణేశుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, బిజెపి పార్టీ మండలశాఖ అధ్యక్షులు రాకేష్, నాయకులు చిలుముల హనుమయ్యచారి, మొకిలే విజేందర్, వెంకటరెడ్డి, మోత్కుపల్లి మధు, లచ్చిరెడ్డి, మోతుకు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నాయక మంటపాలను సందర్శించిన ఆది శ్రీనివాస్

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ పట్టణంలోని పలు వినాయక మండపాల వద్ద రాజన్న ఆలయ మాజీ చైర్మన్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని రామ్‌మందిర్ వీధి, మహాలక్ష్మి, అనుపురంలోని విఘ్నేశ్వరున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులు అందరికీ ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండి రైతుల జీవితాల్లో వెలుగులు నిండాలని, అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వినాయకుడిని వేడుకున్నారు. ఆయన వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, నాయకులు కూరగాయల కొమురయ్య, చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, అరుణ్‌తేజచారి, కనికరపు రాకేష్, దాడి మల్లేశం, కోలకాని రాజు, మర్రిపల్లి రాజు, తదితరులు ఉన్నారు.

# ఆదిలాబాద్ వార్త



# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

**సిరికొండ, ప్రభాతవార్త**

మండల కేంద్రంతో పాటు రాయిగూడ, పొన్న, సుంకిడి, ధర్మసాగర్, కన్నాపూర్, రాంపూర్, తుమ్మల్‌పాడ్, కుంటాగూడ, చిమ్మన్‌గుడి గ్రామాల్లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయులు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపెల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్, భాస్కర్,నవనీత్, అనిల్, శ్రీనివాస్, లక్ష్మి, రజిత పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు భరోసా

- ఎంపీపీ రాథోడ్ సజన్

**నేరడిగొండ, ప్రభాతవార్త**

మండలంలోని సీఎం సహాయనిధి ఎంతో మంది పేదవారికి వరంలాంటిదని ఎంపీపీ రాథోడ్ సజన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయ ఆవరణలో లబ్దిదారులకు బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఆదేశాల మేరకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ రాథోడ్ సజన్ మాట్లాడుతూ దేశంలోనే లేని సంక్షేమ పథకాలను మన రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సజన్‌తో పాటు వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ శివారెడ్డి, సీనియర్ నాయకులు గాదె శంకర్, తిత్ర నారాయణ సింగ్, డాక్టర్ జహీర్, కమల్‌సింగ్, సర్పంచ్ విశాల్ పాల్గొన్నారు.



## సెల్ టవర్ల మంజూరు

**నేరడిగొండ, ప్రభాతవార్త**

మండలంలోని మారుమూల ప్రాంతాలైన ఆదివాసీ గ్రామాలకు సెల్ టవర్ల రెండు మంజూరయ్యాయి. దీనికి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజు యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చొక్కా పెల్లి రాములు, దళిత మోర్చా జిల్లా కార్యదర్శి అనుపట్ల సంజీవ్‌కుమార్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మెరుగు శ్రీధర్, దళిత మోర్చా మండల అధ్యక్షులు శ్రీధర్మపురి రాఘవులు పార్లమెంట్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జడ్పీటీసీ గోణేష్‌రెడ్డికి సన్మానం

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

తలమడుగు మండలంలోని ఖోడద్ గ్రామంలో అభ్యుదయ యూత్ గణేష్ మండలి వద్ద జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం పాల్గొన్నారు. అనంతరం జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. అదే గ్రామానికి చెందిన కో ఆప్షన్ మెంబర్ బాబు ఖాన్ తండ్రిని, మెస్త్రీ రాములు, తైపక్ సురేష్‌ని అనారోగ్యంతో బాధ పడుతుండా వారిని పరామర్శించి, బుదరి దత్తు మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈయన వెంట ఉప సర్పంచ్ నారాయణరెడ్డి, లస్మారెడ్డి, కృష్ణరెడ్డి, సంతోష్, నరేష్, గంగారెడ్డి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్పీటీసీ

## సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించాలి

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనమైన సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రకటిస్తూ ఆ రోజున జాతీయ జెండా ఎగుర వేయాలని ఆదిలాబాద్ జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల బీజేపీ అధ్యక్షులు నల్ల రత్నాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ గత 20 సంవత్సరాలుగా పాలక ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని రావడంతో ముఖ్యమంత్రి కేసీఆర్ విమోచన దినోత్సవానికి బదులుగా ఎంఐఎం పార్టీకి తలొగ్గి జాతీయ సమైక్యత దినంగా పేరు మార్చి ప్రకటించారన్నారు. అదే విధంగా రానున్న ఎన్నికలలో తప్పకుండా బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు.



## వీఆర్ఏల సమస్యలను పరిష్కరించలేని చేతగాని ప్రభుత్వం

– ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ అరెల్లి మల్లేష్ మాదిగ

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

వీఆర్ఏల సమస్యలను పరిష్కరించలేని చేతగాని టీఆర్ఎస్ ప్రభుత్వమని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ అరెల్లి మల్లేష్ మాదిగ అన్నారు. సోమవారం ఇచ్చోడ మండల కేంద్రంలోని వీఆర్ఏ జేఏసీ మండల అధ్యక్షులు గడ్డం ప్రసాద్ ఆధ్వర్యంలో 43వ రోజులుగా జరుగుతున్న నిరవధిక దీక్షలకు ఎమ్మార్పీఎస్ మద్దతు ప్రకటించింది. ఈసందర్భంగా ఆయన ప్రభుత్వం వీఆర్ఏలకు ఇచ్చిన హామీ వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ బోథ్ నియోజక వర్గ ఇన్‌చార్జి దుబ్బాక సుభాష్ మాదిగ, సీనియర్ నాయకులు సిరిసిల్ల భూమయ్య, శంకర్, జిల్లా కో కన్వీనర్ బరుకుంటి సుభాష్, విష్ణు పాల్గొన్నారు.



## ఏఎన్ఎంకు ఘన సన్మానం

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

తలమడుగు మండలంలోని దేవాపూర్ గ్రామ పంచాయతీలో ఉత్తమ ఏఎన్ఎంగా అవార్డు పొందిన వెంకటమ్మ, ఆశాకార్యకర్త రాణిలను గ్రామ పంచాయతీ సర్పంచ్ ఫాతీమా అబ్దుల్లా, కార్యదర్శి అర్చన, ఉప సర్పంచ్ అశోక్, నారాయణ, హబీబ్, వార్డు మెంబర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కరోనా సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేవాపూర్ గ్రామ ప్రజలకు వెంకటమ్మ చేసిన సేవలను కొనియాడారు.



మాట్లాడుతున్న సాజిద్‌ఖాన్

## 10 కిలో మీటర్ల పాదయాత్రను నిర్వహించాలి

**జైనథ్, ప్రభాతవార్త**

సెప్టెంబర్ 7వ తేదీన ఏఐసీసీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్నటువంటి భారత్ జోడోయాత్రకు సంఘీభావంగా ప్రతి నియోజక వర్గ కేంద్రాల్లో 10 కిలో మీటర్ల పాదయాత్రను నిర్వహించాలని ఏఐసీసీ పిలుపుచ్చిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సాజిద్‌ఖాన్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈయాత్రలో ప్రధానంగా దేశంలో జరుగుతున్నటువంటి మతపరమైన దాడులు, పెరుగుతున్నటువంటి నిత్యవసర ధరలు, నిరుద్యోగం ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరక 3700 కిలో మీటర్ల పాదయాత్ర కొనసాగుతుందని చెప్పారు. ఈనెల 8వ తేదీ జైనథ్ మండల కేంద్రంలో భారత్ జోడో యాత్రకు సంఘీభావంగా పాదయాత్ర ఉదయం 9గంటలకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు భూపెల్లి శ్రీధర్, జిల్లా బీసీ సెల్ నాయకులు సంగ రాజు యాదవ్, జైనథ్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు పిడుగు స్వామి యాదవ్, మైనార్టీ నాయకులు సాబీర్, కాంగ్రెస్ నాయకులు గోవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలి

**నేరడిగొండ, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఐకేపీ సీలు విజన్ బిల్డింగ్ విధానం సంబంధించిన మీటింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ మహిళలు అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా ముందుండే విధంగా ప్రతి కార్యక్రమంలో మహిళలను శిక్షణలు ఎన్నో పాలు కల్పిస్తున్నారని, విజన్ బిల్డింగ్ నిర్వహించే విధానంలో నేరడిగొండ మండలంలో ఐకేపీ సీలు గ్రామ మహిళలకు సంఘాల పట్ల అభివృద్ధిని పెంచుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో కార్యవర్గ సభ్యురాళ్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో డీపీఎం లత, ఐబీ డీపీఎం నరేందర్, ఫైనాన్సర్ ఏపీఎం సుదర్శన్, సీబీఓ గంగాధర్, సీసీలు, మహిళలు పాల్గొన్నారు.



# నల్లబ్యాడ్జీలు ధరించి ఎల్ఐసి ఏజెంట్ల నిరసన

**మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి వినతి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

ఎల్ఐసి యాజమాన్యం అసంబద్ధ, నిరంకుశ వైఖరిని నిరసిస్తూ నిర్మల్ జీవిత భీమా కార్యాలయం ముందు ఏజెంట్లు సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. భారతీయ జీవిత భీమా ఆల్ ఇండియా ఏజెంట్ల సమాఖ్య 1964 జేఏసి పిలుపుమేరకు యాజమాన్యం మొండివైఖరిని నిరసిస్తూ భారతీయ జీవితభీమా సంస్థ 66వ వారోత్సవాలను బహిష్కరిస్తూ నిరసన వ్యక్తం చేశారు. భారతదేశ వ్యాప్తంగా ఏజెంట్లు తమ కార్యాలయాల ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి ఈనెల 1వ తేది నఉండి 7వ తేది వరకు వారం రోజుల పాటు నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఏజెంట్ల సమాఖ్య అధ్యక్షుడు గాండ్ల నారాయణ తెలిపారు. ఎల్ఐసీ పాలసీదారులకు పాలసీలపై బోనస్ పెంచడంతోపాటు ఇన్సూరెన్స్ పాలసీలపై జీఎస్టీ రద్దు, పాలసీలపై ఇస్తున్న లోన్స్, బకాయి ప్రీమియం లపై వడ్డీ రేట్ల తగ్గింపు, ఎల్ఐసీ పాలసీ బాండ్లను పోస్టల్ ద్వారా కాకుండా పాత



పద్దతిలోనే ఇవ్వాలని, ఐదు సంవత్సరాల పైబడిన కట్టని ల్యాప్స్ పీలసీలను పునరుద్ధరణకు పాలసీదారులకు అవకాశం కల్పించాలని, ఏజెంట్లకు గ్రూపు ఇన్సూరెన్స్ పెంపుదల, పాలదీదారులు మెరుగైన సేవలు అందించాలనే తదితర డిమాండ్లతో నిరసన కార్యక్రమాలు భారతదేశ వ్యాప్తంగా వారం రోజులపాటు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అలాగే 5వ రోజు కార్యాలయంలో సేవలు నిలిపివేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాండ్ల నారాయణ, ప్రధాన కార్యదర్శి భాస్కర్, వినోద్, శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## ఎల్ఐసీ ఏజెంట్లకు మద్దతు తెలిపిన మంత్రి అల్లోల

సోన్, ప్రభాతవార్త

అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి నిర్మల్ ఎల్ఐసీ ఏజెంట్లకు సోమవారం రోజు ఏజెంట్స్ రెస్ట్ డేకు మద్దతు తెలుపుతూ మీకు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలపడం జరిగింది. మంత్రికి ఎల్ఐఎఫ్ఐ నిర్మల్ తరపున అలాగే లియాఫీ బిల్డింగ్‌కు 10 లక్షల రూపాయలు మంజూరు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవేంధర్‌రెడ్డి, జడ్పి చైర్మెన్ విజయలక్ష్మి రామ్‌కిషన్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## వీఆర్ఏలను అరెస్ట్‌చేసిన పోలీసులు

లక్ష్మణచాంద, ప్రభాతవార్త

మండలంలోని వీఆర్ఏలు తమ యొక్క డిమాండ్లను కేసీఆర్ ప్రభుత్వం అమలు చేయాలని జేఏసి పిలుపుమేరకు వీఆర్ఏలు ధర్నా చేపట్టారు. కాగా సోమవారం రోజు ప్రోగ్రాం నిమిత్తం లక్ష్మణచాంద మండలంలో వీఆర్ఏలను ముందుగానే అరెస్ట్‌చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల ప్రసిడెంట్ దినకర్, వైస్ ప్రెసిడెంట్ భూమన్న, జమాల్, పెద్దన్న, రాజేశ్వర్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 7న జిల్లా స్థాయి సంఘం సమావేశం

ఆసిఫాబాద్, ప్రభాతవార్త

కుమ్రం భీం జిల్లా స్థాయి సంఘ సమావేశాలు ఈ నెల7న నిర్వహిస్తున్నట్లు జడ్పిసీఈఓ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10.30 గంటలకు జడ్పి కార్యాలయంలో నిర్వహించే ఈ స్థాయి సంఘం సమావేశంలో అధికారులు, గౌరవ సభ్యులు సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

## షీటీం సేవలపై అవగాహన

కాగజ్‌నగర్, ప్రభాతవార్త

మహిళలు షీటీం సేవలను ఉపయోగించుకోవాలని ఏఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. సోమవారం కాగజ్‌నగర్ పట్టణంలోని జడ్పిహెచ్ఎస్ ఓల్డ్ తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులకు షీటీం సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలని , షీటీం క్యూర్‌కోడ్, ఫోన్ హరాస్మెంట్, సైబర్ నేరాలు, బాల్య వివాహాలను అరికట్టడం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఈవిటీజింగ్‌కు పాల్పడినా, బాల్య వివాహాలు చేసినా తమకు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. షీటీం సేవల కోసం 9346987215 సెల్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ కానిస్టేబుల్ రమాదేవి, ఉపాధ్యాయులు జ్యోతి విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులను సన్మానించిన సర్పంచ్ ముత్యంరెడ్డి

లక్ష్మణచాంద, ప్రభాతవార్త

మండలంలో గ్రామపంచాయతీ తరపున సర్పంచ్ సురకంటి ముత్యంరెడ్డి ఉపాధ్యాయ దినరోత్సవం సందర్భంగా మండలంలోని కస్తూర్బా, హైస్కూల్, ప్రైమరీ స్కూల్, పాఠశాలల్లో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. సర్పంచ్ ముత్యంరెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సేవలు అత్యున్నమైనవని, గురువులు లేకుంటే ప్రపంచం చీకటి కోణంలో ఉంటుందని గురువుల వలన ఎంతోమంది అత్యున్నతమైన స్థానాలలో ఉన్నారని ఉపాధ్యాయులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముత్యంరెడ్డి, పంచాయతీ సెక్రటరీ విక్రమ్ రాజ్, అక్బర్, అజయ్ వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు న్యాయం చేయాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త

ఇటీవల నిర్వహించిన పోలీసు ప్రిలిమ్స్ పరీక్షలలో బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు కట్ ఆఫ్ మార్కులు తగ్గించి ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 40 మార్కులు బీసీ అభ్యర్థులకు 50 మార్కులు కట్ ఆఫ్ చేసి ఫలితాలు విడుదల చేయాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని బహుజన సమాజ్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీకాంత్ అన్నారు. దీనిపై జిలాన కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో బీఎస్పీ నాయకుడు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

## ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్, ప్రభాతవార్త

సీబి స్టడి సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్-3, 4, డీఎస్సి పరీక్షలకు నిర్వహించే ఉచిత శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని బీసి సంక్షేమశాఖ అధికారి సత్యనారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 9వ తేదీ వరకు దరఖాస్తుల గడువు పొడగించడం జరిగిందని తెలిపారు. దీనికి గాను ఉమ్మడి జిల్లాలోని డిగ్రీ పాసైన నిరుద్యోగ అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో చేసుకోవాలని సూచించారు. గతంలో ఆన్‌లైన్‌లో అప్లై చేసుకున్న అభ్యర్థులు మళ్లీ చేసుకోవద్దని తెలిపారు.



మధ్యాహ్న భోజనంను పరిశీలిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

## ఎండిఎం ఛార్జీలు పెంచాలి

ఆసిఫాబాద్, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనంకు చార్చీలు పెంచాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని జడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి ప్రతీ విద్యార్థికి కేవలం రూ. 5 మాత్రమే ప్రభుత్వం కేటాయిస్తుందని ఈ రూ. 5లతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఎలా అందుతుందని ప్రశ్నించారు. కాలానికి అనుగూణంగా మధ్యాహ్న భోజనానికి చార్జీలు పెంచాలని ప్రతీ రోజు మెనూ పాటించాలని, నాణ్యమైన విద్యతో పాటు కనీస వసతులు కల్పించాలని పలు డిమాండ్‌లు చేశారు. విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను త్వరిగతిన పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పీడిఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి కళ్యాణ్, నాయకులు అజయ్, విలాస్, రమేష్, తదితరులు ఉన్నారు.

# ప్రజావాణి సమస్యల పరిష్కారం దిశగా కృషి..

**- జిల్లా కలెక్టర్ భారతి హోళీకేరి**

మంచిర్యాల, ప్రభాతవార్త

ప్రజావాణి కార్యక్రమంలో ఆర్జీదారుల నుండి స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భారతి హోళీకేరి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. లక్షెట్టిపేట మండలంలోని గూడెం గ్రామానికి చెందిన కానగంటి సుమలత తాము లింగయ్య వద్ద 1 ఎకరం 1 గుంట భూమిని కొనుగోలు చేశామని, ముటేషన్ కొరకు దరఖాస్తు చేసుకోగా రికార్డులలో లింగయ్యకు 25 గుంటలు మాత్రమే ఉందని, ఇరిగేషన్ కొరకు 2011 లో 16 గుం॥ల భూమి తీసుకోగా, రెండవ సారి సైతం తీసుకున్నట్లుగా చూపుతున్నారని, దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. జన్నారం మండలం మొర్రిగూడ గ్రామానికి చెందిన బదావత్ జ్యోతి తనకు కళ్యాణలక్ష్మి అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. మంచిర్యాల పట్టణం రాంనగర్ ప్రాంతానికి చెందిన బొమ్మిదేని లక్ష్మి తాను రెండు పడక గదుల పథకంలో దరఖాస్తు చేసుకోగా ఇందిరమ్మ ఇల్లు కలిగి ఉన్నట్లు చూపుతుందని, గతంలో ఇందిరమ్మ ఇంటి కొరకు దరఖాస్తు చేసుకున్నప్పుడు ఆన్‌లైన్లో



మంజూరైనట్లుగా పేరు వచ్చినప్పటికీ నాకు స్థలం చూపెట్టలేదని, నిరుపేద అయిన తనకు రెండు పడకగదుల పథకంలో ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం ట్యాంక్ బస్తీకి చెందిన సాంబారి నవీన శ్రీ తాను వికలాంగురాలినని, బిఎస్‌సి (ఎస్) చదివిన తనకు బస్తీ దవాఖానలో ఉద్యోగం కల్పించిన ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. వేమనపల్లి మండలం దస్నాపూర్, కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతులు తమకు 2007-08 లో అసైన్‌మెంట్ పట్టాలు ఇవ్వడం జరిగిందని, ఆన్‌లైన్‌లో చేసినప్పుడు మోకాపై ఉన్న పట్టాదారులను తొలగించి ఇతరులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయడం జరిగిందని, ఈ కారణంగా అసలు పట్టాదారులమైన మాకు ప్రభుత్వం వచ్చే రైతుబంధు పంట రుణాలు ఇతరత్రా నష్టపోతున్నామని, దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను ఆయా సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగులకు పదోన్నతి పత్రాలు అందజేత

నస్పూర్, ప్రభాతవార్త



శ్రీరాంపూర్ ఏరియా లోని ఆర్కే6 గనిలో 2021వ సంవత్సరంలో విధుల్లో చేరి 190 అండర్ గ్రౌండ్ మస్టర్లు/240 సర్ఫేస్ మస్టర్లు పూర్తి చేసిన 266 మంది బదిలీ వర్కర్లకు సోమవారం గని ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గని మేనేజర్ తిరుపతి, తెబొగకాసం ఏరియా ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి జనరల్ మజ్దూర్ పదోన్నతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ కాదాసి శ్రీనివాస్, డిప్యూటి మేనేజర్ కొమురయ్య, పిట్ ఇంజినీర్ శ్యాం కుమార్, ఇంజినీర్ ఆర్.మహేష్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కె. సునీల్ కుమార్, ఆఫీస్ సూపరింటెండెంట్ సత్యనారాయణ, గుర్తింపు సంఘం నాయకులు చిలుముల రాయమల్లు, కుమారస్వామి, వెంకట్రాజం, లక్ష్మినారాయణ, భూమయ్య, రమేష్, ఆఫీస్ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

## నూతన పెన్షన్ గుర్తింపు కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు

మంచిర్యాల, ప్రభాతవార్త



మంచిర్యాల నియోజక వర్గం మంచిర్యాల మున్సిపాలిటీలోని 13,14,15 వార్డ్‌కి చెందిన 170 మంది లబ్ధిదారులకు పెన్షన్ గుర్తింపు కార్డులను అందజేసిన మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పెంట రాజయ్య గారు, మున్సిపల్ కమీషనర్ గారు, ఏఎంసి ఛైర్మన్ పల్లె భూమేష్, 13 వార్డు కౌన్సిలర్ నల్ల శంకర్, 14 వార్డు కౌన్సిలర్ పోరెడ్డి రాజు, 15 వార్డు శ్రీరాముల మల్లేష్ సుజాత, ముఖ్య నాయకులు, పట్టణ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బెల్లంపల్లి శాంతిఖని గని వినాయకుడి నిమజ్జనం

బెల్లంపల్లి, ప్రభాతవార్త :



శాంతిఖని గనిలో ప్రతిష్టించిన వినాయకుడి నిమజ్జనం సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు. ముందుగా గణనాథుడికి పూజలు నిర్వహించారు. ఆ తర్వాత గని ఆవరణ నుండి బెల్లంపల్లి చెరువు వరకు శోభాయాత్ర తీసి వినాయక నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ సంజయ్‌కుమార్ సిన్హా, రక్షణ అధికారి పి.రాజు, పిట్‌ఇంజనీర్ రాంబాబు, ఈఎస్‌ఓ రాంసాగర్, టిబిజికెఎస్ నాయకులు వెంకటరమణ, దాసరి శ్రీనివాస్, ఏఐటియుసి నాయకులు దాసరి తిరుపతి గౌడ్ మరియు ఇతర అధికారులు, గని ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

**– పలువురు ఉపాధ్యాయులకు సన్మానం**

నస్పూర్, ప్రభాతవార్త



ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నస్పూర్ మున్సిపాలిటీ 22వ వార్డు పరిధిలోని శ్రీకృష్ణవేణి హై స్కూల్, రేడియంట్ హై స్కూల్, శ్రీ రెయిన్‌బో ప్లే స్కూల్, ఆక్స్‌ఫోర్డ్ స్కూల్, బ్లూ బర్డ్స్ హై స్కూల్, లిటిల్ రోబోస్ స్కూల్, న్యూ విజన్ పాఠశాలల్లో సుమారు 174 మంది ఉపాధ్యాయులను మున్సిపల్ ఛైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, స్థానిక కౌన్సిలర్ వంగ తిరుపతి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దగలిగే శక్తి కేవలం గురువులకు మాత్రమే ఉందన్నారు. పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా అలరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, 25వ వార్డు కౌన్సిలర్ అన్నపూర్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గరిసె భీమయ్య, టిఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు సమ్మయ్య, టిఆర్ఎస్ నాయకులు గౌస్, మోహన్, పట్టణ యూత్ కార్యదర్శి కాటం రాజు, జాయింట్ సెక్రెటరీ సాజిత్, ఆకుల రమేష్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గన్నారు.

### ఎస్ఆర్ఆర్ హైస్కూల్, మథర్స్ ప్రైడ్ ప్లే స్కూల్‌లో...

నస్పూర్ పట్టణంలోని ఎస్ఆర్ఆర్ హై స్కూల్, ఆర్ అండ్ ఆర్ తాళ్ళపల్లి ప్లాట్స్‌లోని మథర్స్ ప్రైడ్ ప్లే స్కూల్‌లో సోమవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఆర్ పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ కరస్పాండెంట్ పెట్టం మల్లేష్, హెడ్ మాస్టర్ రేగళ్ళ ఉపేందర్, ఉపాధ్యాయులు రాజేందర్, మథర్స్ ప్రైడ్ ప్లే స్కూల్ ప్రన్సిపాల్ రామకృష్ణా రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

బెల్లంపల్లి, ప్రభాతవార్త

బెల్లంపల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులు మిగతా తరగతుల వారికి పాఠాలను భోదించి స్వయం దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రసంగిస్తూ కృషి, పట్టుదల, అంకితభావం కలిగి ఉండాలన్నారు. శ్రీశ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకొని అందరు విద్యార్థినీవిద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఇందులో పాల్గొన్న పాఠశాల ఉపాధ్యాయులను కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ ఇ.రవిప్రసాద్, ప్రిన్సిపల్ ఎం.రాజు రమేష్ ప్రత్యేకంగా అభినందించారు.



ఉపాధ్యాయిని ఉపాధ్యాయ వేషధారణలతో పాఠశాల విద్యార్థులు



## ప్రజలు తమ సమస్యలు గ్రీవెన్స్‌లో విన్నవించాలి

**● మండల ప్రత్యేక అధికారి దుర్గాప్రసాద్**

బెల్లంపల్లి, ప్రభాతవార్త :

గ్రామాలలో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రతి సోమవారం బెల్లంపల్లి తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల విభాగంకు ప్రజలు నేరుగా హాజరై తమ విజ్ఞాపనలు అందజేయాలని జిల్లా ఎస్సీ కార్పోరేషన్ ఈడీ, బెల్లంపల్లి మండల ప్రత్యేక అధికారి దుర్గాప్రసాద్ అన్నారు. ఈ మేరకు తహశీల్దార్ నిర్వహించిన గ్రీవెన్స్‌లో పాల్గొన్నారు. ఇక్కడ నిర్వహించిన ప్రజాఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో ఐదు విజ్ఞాపనలు వచ్చాయని తెలిపారు. వాటిలో మూడు సింగరేణి పాత క్వార్టర్లలో తాము ఉంటుండగా ఇతరులు వీటిని కబ్జా చేసినట్లు బాధితులు తమకు విన్నవించినట్లు ఆయన తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించాలని తహశీల్దార్ కుమారస్వామికి నివేధించినట్లు ఆయన తెలిపారు. అంతే కాకుండా మరో రెండు విజ్ఞాపనలు గ్రామాలకు చెందినవని వీటిని పరిష్కరించాలని మండల అభివృద్ధి అధికారిని ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ కుమారస్వామి, ఎంపీడీఓ రాజేందర్, పిఆర్ఎస్ఏఈ పరంజ్యోతి, ఈజిఎస్ఏపీఓ జీనత్, ఎంపీఓ శ్రీనివాస్ వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్‌కుమార్, హెచ్ఈఓ సమ్మయ్య, అధికారులు సుందరేష్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రశంసాపత్రాలను అందిస్తున్న కలెక్టర్,జడ్పిచైర్మన్, అడిషనల్ కలెక్టర్, సర్వేపల్లి రాధాకష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు, ఉపాధ్యాయులు

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

# ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే..

**- కలెక్టర్ రాహుల్‌రాజ్**

**ఆసిఫాబాద్,ప్రభాతవార్త**

దేశానికి ఉత్తమమైన పౌరులను అందించే బాధ్యత ఉపాధ్యాయులదేనని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మిలు పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జడ్పిహెచ్‌ఎస్ బాలికల పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ఆర్థిక అభివృద్ధి, సంక్షేమం యువత చేతిలోనే ఉంటుందని బాల్యం నుండి పిల్లలకు మంచి నడవడిక సత్ప్రవర్తన ,క్రమశిక్షణ అందించి ఉత్తమ పౌరులుగా తిర్చిదిద్దేది ఉపాధ్యాయులు మాత్రమేనని వెల్లడించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతి వరకు ఎన్నో సేవలు అందించారని ఆయన జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆయన స్ఫూర్తితో ఉపాధ్యాయులు, విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించాలని, విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించడానికి ఉపాధ్యాయులే తొలిమెట్టు అని పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఉన్నత మైనదని భావి తరాలను సన్మార్గంలో నడిపించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శనలు అందరిని అలరించారు. అంతకు ముందు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, డీఈఓ అశోక్, విద్యాశాఖ అధికారులు ఉదయ్‌బాబు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**జైనూర్,ప్రభాతవార్త**

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాల కీలకమని, ఉపాధ్యాయులు దేశ భవిషత్తు నిర్మాతలని రాష్ట్ర హాజ్‌కమిటి సభ్యులు ఇంతియాజ్‌లాల, మండల పరిషత్ ఉపాధ్యాయుడు చిర్లె లక్ష్మణ్‌లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కెరళా గ్రామర్ పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయ పాత్ర పోషించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ కొడప హన్నుపటేల్, సర్పంచ్‌లు తిరుపతి, శ్యామ్‌రావు, సీనియర్ నాయకుడు మెస్రతం అంబాజిరావు, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఆత్రం శంకర్, ఆత్రం భీంరావు, ముబిన్, భారతి గ్రామర్, కెరళ గ్రామర్ పాఠశాల ప్రదానోపాధ్యాయులు సురేందర్, షేక్ జమీల్, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, కెరళా గ్రామర్ పాఠశాల ఇంచార్జి షేక్ అచల్; ఉపాధ్యాఉలు అందల్, జయశ్రీ, రూపా, ఆస్మ, సాజెదా, సంగీత, స్వాతి, ఆలం, మైమున, సుఖదేవి, తదితరులు ఉన్నారు.

## సీనియర్ సిటిజన్ ఉపాధ్యాయులకు సన్మానం

**కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని సోమవారం స్థానిక ఎంఈఓ కార్యాలయంలో పది మంది సీనియర్ సిటిజన్ ఉపాధ్యాయులు రిటైర్‌మెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరపున శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు పూర్ణచందర్‌రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని వారు బోధించిన బోధన వల్ల ఎందరో విద్యార్థులు ఉన్నత స్థాయిలకు ఎదిగారని అన్నారు. ఉపాధ్యాయులు చేసిన సేవలు మరువలేనివని ఈ సందర్భంగా అన్నారు. సన్మానించబడిన వారిలో తాళ్లపల్లి రామారావు, బావండ్లపల్లి నర్సయ్య, జగదీశ్వర్, విజయ్‌కుమార్, జగదీశ్వరయ్య, కె.లక్ష్మినారాయణ,తలండి లక్ష్మణ్, నజీర్‌హైమద్‌లు ఉన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా స్థానిక ట్రెజరి ఆఫీసర్ వినోద్‌కుమార్, ఎంపీఓ బిక్షపతి, ఎంఎ వాహబ్, టీఆర్‌ఎస్ మైనార్టీ అధ్యక్షుడు జాకీర్ షరీఫ్, టీఆర్‌ఎస్ నాయకులు వనమాల రాము, దేవయ్య, సీనియర్ సిటిజన్స్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



## నూతన పెన్షన్ డిజిటల్ గుర్తింపు కార్డుల పంపిణీ

**వాంకిడి,ప్రభాతవార్త**



వాంకిడి మండలంలోని ఖమాన గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన నూతన పెన్షన్ లబ్దిదారులకు డిజిటల్ ఆసరా గుర్తింపు కార్డుల పంపిణి కార్యక్రమంలో సర్పంచ్ పెందూర్ పవన్ లబ్దిదారులకు ఆసరా గుర్తిం కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పిటిసి అజయ్‌కుమార్, ఎంపిటిసి హివ్‌రె ప్రవీణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ వృద్ధులకు వితంతువులకు, ఒంటరి మహిళలకు పింఛన్ అందిస్తున్నారని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రకాష్, డైరెక్టర్ గొల్ల తెరాస నాయకులు సదాశివ్, వినోద్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక మార్గాన్ని అనురించాలి

**జైనూర్,ప్రభాతవార్త**



ప్రజలు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి అధ్యాత్మీక మార్గంలో నడవాలని జడ్పిచైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. ఆదివారం రాత్రి మండల కేంద్రంలోని పవర్‌హౌజ్ కాలనీలో గల గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. జడ్పి చైర్‌పర్సన్‌కు స్థానికులు సాంప్రదాయ బద్ధంగా హారతితో, పూలబొకెలతో స్వాగతం పలికారు. ఏకదండుతడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జడ్పిచైర్‌పర్సన్ భక్తుల నుద్దేశించి మాట్లాడారు. అధ్యాత్మీకతతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. ప్రజలు చెడు వ్యవసనాలకు దూరంగా ఉండి భక్తి మార్గంలో నడువాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హాజ్‌కమిటి సభ్యుడు ఇంతియాజ్‌లాల, మార్కెట్ కమిటి చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, సర్పంచ్ పార్వతి లక్ష్మణ్,నాయకులు సుబుర్‌ఖాన్, పోలిపెల్లి నరేందర్ గ్రామస్థులు ఉన్నారు.



## ప్రజావాణి సమస్యలు త్వరగా పరిష్కరించాలి

**ఆసిఫాబాద్,ప్రభాతవార్త**

ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న అర్జిదారుల సమస్యలు త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దరఖాస్తు చేసుకున్న ప్రతీ సమస్యపై అధికారులు క్షుణంగా పరిశీలించి వాటిపై విచారణ చేపట్టి వాటిని పరిష్కరించే విధంగా చూడాలని సూచించారు. ఈ ప్రజావాణిలో సదరం సర్టిఫికెట్ అందజేయాలని, భూ సమస్యలు పరిష్కరించాలని, నిరుద్యోగ సమస్యలపై అర్జిలు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధితశాఖ అధికారులు పాల్గొన్నారు.



## వైశ్య సంఘం ఆధ్వర్యంలో 108 మంగళహారతులు

**కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో గణేష్ నవరాత్రులను పురస్కరించుకుని సోమవారం మంత్రపుష్ప 108 మంగళహారతులను పాడారు. ఈ మంగళహారతులు ఉదయం 9.30 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 2 గంటల వరకు ముగిశాయి. ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన ఆమెను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ పూజా కార్యక్రమంలో వైశ్య సంఘం సభ్యులు, యువజన సంఘం సభ్యులు, మహాళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# పోషణ లోపాన్ని నివారించేందుకు ప్రత్యేక చర్యలు

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** జిల్లాలోని చిన్నారుల్లో పోషణ లోపాన్ని నివారించేందుకు ప్రత్యేకంగా చిరుదాన్యలతో అదనపు ఆహారం అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. సోమవారం సమీకృత కార్యాలయంలో కలెక్టర్ చాంబర్‌లో పోషణ మాసంలో భాగంగా అంగన్‌వాడి ద్వారా అందించడానికి వీలుగా పొషకాహారంపై మిల్లెట్ ఫుడ్ పెస్టివల్ వాల్ పోస్టర్ ను కలెక్టర్ అవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ సూచనల మేరకు జిల్లాలో పొషణ లోపాన్ని నివారించేందుకు ప్రత్యేకంగా చిరుదాన్యలతో అదనపు అహారం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి శనివారం స్ధానిక సంస్ధల భాగస్వామ్యంతో అంగనావ్వాడి పిల్లలకు పోషణ లోపంతో భాదపడుతున్న వారికి అదనపు ఆహారం రాగి జావా, రాగి లడ్డు, పాయసం, చిరు ధాన్యలు ఉపయేగించి చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. రాగులు వంటి చిరు ధాన్యల్లో అధిక మొత్తంలో ఇనుము, కాల్షియం, ప్రొటిన్, ఫైబర్ పదార్ధాలు ఉండడం వలన పెరుగుదల అధికంగా ఉంటుందని ఎముకలు గట్టిపడుతాయని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా విద్యాధికారి రాధకిషన్, అదనపు డిఆర్‌డివో మదన్ మోహాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అర్జిలను సత్వరమే పరిష్కరించాలి



**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజలు సమర్పించిన అర్జిలను సత్వరవే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి అర్జిలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు అర్జిల వివరాలు తెలుపుతూ పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి తమ సమస్యలు తెలిపి పరిష్కారం కోసం ప్రజలు సమర్పించిన అర్జిలను వెంటనే పరిశీలించి పెండింగ్‌లో ఉంచకుండా సత్వరవే పరిష్కరించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, సంబంధించిన అధికారులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దాగున్న నైపుణ్యాలను ఉపాధ్యాయులు గుర్తించాలి

మొదటి పేజీ తరువాయి

సోమవారం జిల్లా కలెక్టర్ స్థానిక అమర్ చంద్ కల్యాణ మండపంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పాల్గొని జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా ప్రవిత్రమైందని, పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను గుర్తించి ప్రోత్సహిస్తే ఉపాధ్యాయులకు సమాజంలో ప్రత్యేక స్థానం లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్దపల్లి



జిల్లాలో ఉపాధ్యాయులు మంచి ప్రతిభతో విద్యార్థులకు సేవలు అందిస్తున్నారని, ఈ రోజు మొత్తం 42 మంది ఉపాధ్యాయులను సన్మానిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని, విద్యార్థుల ఉన్నత స్థాయికి చేరుకునేందుకు కృషి చేస్తారని, వారు ఉన్నత స్థానంలో ఉన్నప్పుడు చూసి సంతృప్తి చెందుతారని తెలిపారు. విద్యా శాఖాధికారి మాధవి మాట్లాడుతూ... తల్లిదండ్రుల తర్వాత విద్యార్థి దశ నుంచి ఉన్నత స్థానంలోకి వచ్చే వరకు ఈ లోకంలో ఎలా నడుచుకోవాలని అనే విషయాలపై అవగాహన కల్పించడంతోపాటు విద్యా బుద్ధులు నేర్పి సమాజంలో ఒక గౌరవ ప్రదమైన స్థానంలో ఉండేందుకు అవకాశం, సహకారం కల్పించే వారు ఉపాధ్యాయులని అన్నారు. అంతకముందు సుల్తానాబాద్ మండలం కదంబపూర్ పాఠశాల ఉపాధ్యాయురాలు గాయత్రి గురు బ్రహ్మ, గురు విష్ణు, గురు దేవో భవ అంటూ స్వాగత నృత్యం చేశారు. కార్యక్రమంలో జడ్పి చైర్మన్ పుట్ట మధు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, జిల్లా విద్యా శాఖాధికారి మాధవి, డిసిఇబి కార్యదర్శి వి.హన్మంతు, ఎసిజిఇ ఎం.రాంరెడ్డి, టి.సురేందర్, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయ కర్తలు విజయ్ కుమార్, జె.శ్రీనివాస్, జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు, ఎం.నరేష్, మండల విద్యాధికారులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తదితరులున్నారు.

## అదనపు కలెక్టర్ స్కావెంజర్ల వినతి

**ముత్తారం, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో సర్వ శిక్ష అభియాన్ ద్వారా నియమించబడిన పాఠశాల స్కావెంజర్లను కొనసాగించాలని జిల్లా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌కు పెద్దపల్లి జిల్లా పాఠశాల స్కావెంటజర్ల జిల్లా అధ్యక్షుడు నాగరాజు, ముత్తారం మండల పాఠశాల స్కావెంజర్ల అధ్యక్షుడు జె.రవి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా తమను విధుల్లోకి తీసుకొని మా కుటుంబాలు రోడ్డున పడకుండా ఉద్యోగ భద్రత కల్పించాలని అదనపు కలెక్టర్‌ను లేఖలో కోరారు.



## రామగుండం సిపిని మర్యాదపూర్వకంగా కలిసిన పెద్దపల్లి డిసిపి



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డిన ఆయన ఛాంబర్‌లో నూతనంగా పెద్దపల్లి డిసిపిగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్. రూపేష్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొక్కను అందజేశారు. అధికారులను సమన్వయ పరుస్తూ ప్రజలతో మంచి సత్సంబంధాలు కలిగి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలలో మమేకమై ప్రజల మన్ననలు పొందే విధంగా పని చేయాలని ఈ సందర్భంగా సిపి చంద్రశేఖర్ డిసిపి రూపేష్‌కు సూచించారు.

## దళిత బంధు లబ్ధిదారులు ఆర్ధికంగా ఎదగాలి

**- అడిషనల్ కలెక్టర్**



**వీణవంక, ప్రభాత వార్త:** దళిత బంధు లబ్ధిదారులు యూనిట్లను సద్వినియోగంచేసుకుని ఆర్థికంగా ఎదగాలని అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ అన్నారు. సోమవారం మండలంలోని కనపర్తి గ్రామాన్ని సందర్శించారు. కనపర్తి గ్రామం నుండి దళితులు పొందిన వివిధ రకాల యూనిట్లను ఆమెతో పాటు ఎంపిడివో శ్రీనివాస్, ఎంపివో ప్రభాకర్, గ్రామ ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో యూనిట్లను పరిశీలించారు. పరిశీలించిన వివరాలను మొబైల్‌యాప్‌లో నిక్షిప్తం చేశారు.

## జివిటిసిలో ఫ్రంట్ లైన్ సూపర్ వైసరీ అఫిషియల్స్‌కు స్టక్చరల్ ట్రైనింగ్ ప్రోగ్రాం



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 జివిటిసిలో ఫ్రంట్ లైన్ సూపర్ వైసరీ అఫిషియల్స్ కు ట్రక్చరల్ ట్రైనింగ్ ప్రోగ్రాం సోమవారం జరిగింది. ముఖ్య అతిథిగా ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఓపెన్‌కాస్ట్, అండర్ గ్రౌండ్ గనులలో పని చేస్తున్న ఫ్రంట్ లైన్ సూపర్ వైసరీ అఫిషియల్స్ కు ఈ నెల 5 నుంచి 17 వరకు 13 రోజుల పాటు ట్రక్చరల్ ట్రైనింగ్ ప్రోగ్రాం క్లాసులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 ఎస్ఓటూజిఎం ఎం.రాంమోహన్, డిజిఎం పర్సనల్ లక్ష్మీనారాయణ, జివిటిసి మెనేజర్ డినెల్ కుమార్, డివైఎస్ఈ వేణుగోపాల్, ఓవర్ మెన్ దీటి సత్యనారాయణ, ఆఫీస్ సూపరింటెండెంట్ కె.శ్రీనివాస రావు, ఆర్జీ 1 ఏరియాలో పని చేస్తున్న ఓవర్ మెన్ , సర్దార్, ఫోర్‌మెన్‌లు పాల్గొన్నారు.

## నిరుపేదింటి ఆడబిడ్డలకు అండగా కళ్యాణలక్ష్మి

**- మంత్రి గంగుల కమలాకర్**



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త** నిరుపేదింటి ఆడబిడ్డలకు అన్నగా, మేనమామగా అండగా నిలబడేందుకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తున్నారని రాష్ట్ర బిసి, పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కరీంనగర్ అర్బన్, కొత్తపెల్లి మండలాలకు చెందిన 133 మంది కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు మంత్రి గంగుల, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా మంత్రి కమలాకర్ మాట్లాడుతూ గతంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదింటి ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలవాలనే ఆలోచన రాలేదన్నారు. స్వయం పాలనలో కెసిఆర్ నిరుపేదింటి ఆడబిడ్డలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ఉన్నత కుటుంబంలో తమ కూతురికి వివాహం జరిపించాలనే ప్రతి తల్లి కోరుకుంటూ భూములను కుదువ పెట్టి పెళ్లిళ్లు చేసిన పరిస్థితులుండేవన్నారు. గత కాంగ్రెస్, బిజెపి పాలకులు నిరుపేదింటి ఆడబిడ్డల గోసను పట్టించుకోలేదన్నారు. సంక్షేమ పథకాల అమలు కేవలం సిఎం కెసిఆర్‌కే సాధ్యమన్నారు. ఈ సందర్భంగా 133 మంది కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు 1.33 కోట్ల రూపాయల పైచిలుకు చెక్కులను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఆడపిల్ల పుడితే బాధపడే రోజులు పోయాయన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ సంక్షేమ పథకాల అమలులో పైసలు దండగగా అబివర్ణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం బడావ్యాపారుల అప్పులు మాఫీ చేయొచ్చు కానీ ఆడబిడ్డలకు పింఛన్, ఇతరత్రా పథకాలు అమలు చేయకూడదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో నగర మేయర్ సునీల్‌రావు, జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ, సుడా చైర్మన్ జివిఆర్, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి హరిశంకర్, తదితరులున్నారు.